# అన్న క్యాంటీన్ నిర్వహణకు రు. లక్ష విరాళం



**చీరాల, సెప్టెంబర్ 16,పెన్ పవర్**

పేదవాడి ఆకలి తీరుస్తున్న, అన్న క్యాంటీన్ నిర్వహణ కోసం, విరాళాలు ఇవ్వడం సంతోషదాయకం అని చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య అన్నారు. ది చీరాల బులియన్ జ్యువెలరీ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టీవీ సురేష్ బాబు, సెక్రెటరీ వర్ణికల నాగేశ్వరరావు, ట్రెజరర్ బి. స్వామి, జాయింట్ సెక్రెటరీ ఊటుకూరు సత్యనారాయణ, గుడిమెట్ల కృష్ణమోహన్, రామ కృష్ణ వాసు, అన్న క్యాంటీన్ నిర్వహణ కోసం, లక్ష రూపా యల చెక్కును ఎమ్మెల్యే కొండ య్య కి అందజేశారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు | పల్నాడు | తిరుపతి
బాపట్ల | ప్రకాశం | నెల్లూరు

# అంతా మేమే.. అంతా మమా!

రేషన్ బియ్యంతో పట్టుబడిన ట్రాక్టర్ ఎక్కడ సారూ..!

రేషన్ బియ్యం పట్టివేతలో అనుమానాలు?

రాష్ట్రమంతా ఒక రూల్.. పీసీపల్లి లో కొత్త రూల్

లేబుల్స్ తో సహా దొరికిన రేషన్ బస్తాలు ఎక్కడివి

అధికారులు బయటకు చెప్పకపోవడంలో అంతర్యం ఏమిటి

అక్రమబియ్యంతో పట్టుబడిన ట్రాక్టర్ ని పోలీసులకు ఎందుకు అప్పగించలేదు.?

బియ్యంతో దొరికిన ట్రాక్టర్ ని పోలీసులకు అప్పగించకపోవడంలో అంతర్యం ఏమిటి

ఎవరికి చెప్పాల్సిన అవసరం మాకు లేదు..-ప్రశ్నిస్తే ఎమ్మెల్యే కి ఫోన్ చేసి చెప్పేస్తా

మేమే పట్టుకుంటాం.. మేమే వదిలేస్తాం.. నా ఇష్టం మీకు చెప్పాల్సిన అవసరం లేదు. మీరు మమ్మల్ని ప్రశ్నిస్తే...

ఎమ్మెల్యే కి ఇప్పుడే ఫోన్ చేసి చెప్పేస్తా..! ఇది సింగరాయకొండ ఎంఎల్ ఎస్ పాయింట్ డీటీ సిహెచ్ కృష్ణ మోహన్ తీరు.



**పీసీపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 16**

వివరాల్లోకి వెళితే అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉంచిన112 బస్తాల రేషన్ బియ్యాన్ని మండల పరిధిలోని పెద అలవలపాడు గ్రామ పంచాయతీలోని కొత్తూరు గ్రామంలో పౌరసరఫరాల శాఖ అధికారులు దాడులు చేసి స్వాధీనం చేసుకున్న సంగతి పాఠకులకు విధితమే. అయితే ఈ బియ్యం పట్టివేత పై అక్కడక్కడా పలు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వచ్చిన ఆరోపణల పై ""పెన్ పవర్"" పౌర సరఫరాల శాఖ అధికారి డిటి సిహెచ్ కృష్ణమోహన్ ను చరవాణిలో వివరణ కోరగా కొత్త రూల్స్ మాకు తెలియదు . మాకు ఉన్నటువంటి రూల్స్ ప్రకారమే ఫాలో అవుతాం, మీకు చెప్పాల్సిన అవసరం లేదని అవసరం లేదని, ఏదైనా ప్రశ్నిస్తే, ఇప్పుడే ఎమ్మెల్యేకి ఫోన్ చేసి చెప్పేస్తానని డిటి సిహెచ్ కృష్ణమోహన్ చెప్పడం విడ్డూరంగా ఉంది. అక్రమ బియ్యంతో పట్టుబడిన వాహనాన్ని పోలీసులకు అప్పచెప్పాల్సిన అవసరం లేదని.. ట్రక్కు కి ఇంజన్ లేదు. ఇంజన్ పక్కన ఉంది. అని చెబుతున్నారు. మరి ఇంజన్ పక్కన ఉంటే.. ట్రాక్టర్ ట్రక్కులో లోడ్ చేసి ఉంచిన బియ్యాన్ని పట్టుబడి రేకుల షెడ్డు లోకి ఇంజన్ లేకుండా ట్రక్కు మాత్రమే తీసుకుని వచ్చిందా..! ఇది ఇలా ఉంటే అధికారి డిటి సిహెచ్ కృష్ణమోహన్ మాత్రం కొత్తగా రూల్స్ మాకు చెప్పాల్సిన పనిలేదని మాట్లాడడం ఆశ్చర్యం కలిగిస్తుంది..?

రాష్ట్రంలో ఎక్కడైనా పౌరసరఫరా శాఖలో అవినీతి అక్రమాలకు పాల్పడితే వెంటనే 7ఏ, కేసులు నమోదు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఇక్కడ మాత్రం అంతా మేమే.. అంతా మమా.. అన్నట్టు 6ఏ కేసు నమోదు చేశామని చెప్పడం విశేషం. రేషన్ బియ్యం అక్రమార్కులకు అండగా మాట్లాడుతున్న ఆ అధికారి తీరును చూస్తుంటే పలు అనుమానాలకు తావిస్తుంది. తప్పు చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షించాల్సింది పోయి అక్రమార్కులకు అండగా ఉంటూ అధికారులే తప్పులు చేస్తున్నారు . లేబుల్స్ తో సహా దొరికిన (50 కిలోలు కలిగిన) రేషన్ బియ్యాన్ని ఎక్కడి నుంచి వచ్చాయి. ఏ షాపు నుంచి తీసుకుని వచ్చారన్న విషయాన్ని అధికారులు దాచి పెట్టడంలో వెనుక ఉన్న రహస్యం ఏమిటని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి . ఈ విషయం బయటకు పొక్కకుండా కప్పిపుచ్చేందుకు ప్రయత్నం తీవ్రంగా చేశారని తెలుస్తోంది?. పట్టుబడిన వాహనాన్ని పోలీసులకు అప్పచెప్పకుండా..! బియ్యం దొంగకే అప్పచెప్పామని ఆ అధికారి చెప్పడంలోనే రహస్యం ఏంటో తెలుస్తోంది.. ? ఏం జరిగి ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఈ విషయంపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని పలువురు కోరుతున్నారు.

## కాక పుట్టిస్తున్న

# వంట నూనె ధరలు

### సుంకాలను పెంచేసిన కేంద్రం -సామాన్యులపై మరో భారం

### ఇప్పటికే తలకు మించిన భారంగా నిత్యవసరాల ఖర్చు





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం, నెల్లూరు సెప్టెంబర్ 17**

ఏం తినాలి.. ఏం కొనాలి.. అన్నట్టుంది ప్రస్తుత పరిస్థితి. వంట గదిలోకి వెళ్తే చాలు పప్పు నుంచి ఉప్పు వరకూ, కూరగాయల నుంచి ఉల్లిపాయల వరకూ.. వీటితో ఏం వండాలన్నా గుండె అ'ధర' తోంది.. నిత్యావసరాల ధరలు అంతకంతకూ పెంచుకుంటూ పోతే ఎలా తినేదని సర్వత్రా నిరసన వెల్లువెత్తుతోంది.. ఈ జాబితాలోకి వంట నూనె కూడా చేరింది. ఇది జనానికి మరింత భారంగా మారింది. కేంద్రం తెచ్చిన వంట.. మంట గురించి తెలుసుకుందాం రండి. పెరిగిన నిత్యావసరాల ధరలు జనానికి కంగారు పుట్టిస్తున్నాయి.. ఏం తినాలో తెలియక ఆందోళన రేకెత్తిస్తున్నాయి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో వచ్చి మూడు నెలలు దాటుతున్నా ధరల నియంత్రణకు వెనుకడుగు వేస్తున్నాయి. ఇది చాలదన్నట్టు రోజూ ఇంట్లో వంటకాల్లో ఉపయోగించే నూనెలపై కేంద్రం సుమారు 20 శాతం మేర సుంకం పెంచింది. ఇదే మార్కెట్ లో ధరల పెరుగుదలకు కారణమైంది. వంట నూనెల సుంకం పెంచుతారని ముందే భావించిన వంట నూనె తయారీ కంపెనీలు మూడు రోజుల నుంచి సరఫరా నిలిపివేసినట్లు వర్తకులు చెబుతున్నారు. రెండేళ్ల కిందట రష్యా- ఉక్రెయిన్ యుద్ధ ప్రభావంతో పెంచిన ధరల తరహాలోనే కృత్రిమ కొరత సృష్టించి వంట నూనె ధరలను భారీగా పెం చుకుంటూ పోతారనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇలా పెంచేసి.. చిల్లర వ్యాపారుల వరకూ మరింత అదనపు ధర లకు విక్రయించే అవకాశం లేకపోలేదని అభి ప్రాయం వ్యక్తమవుతుంది. కేంద్ర ప్రభుత్వం సుంకాల పెంపు ప్రకటన వెలువడగానే హోల్సేల్ వ్యాపారులు వంట నూనెల కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. ఇప్పటికే నూనెల నిల్వలను బ్లాక్ మార్కెట్ కు తరలించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. హోల్సేల్ కిరాణా దుకాణాల వద్ద నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. అలాగే రిటైలర్లు కూడా తమ వద్ద ఉన్న వంట నూనెలను సుమారు. 25 శాతం మేర పెంచేసి విక్రయిస్తున్నారు. వినియో గదారుల స్థితిని బట్టి చిన్న దుకాణాల్లో మరింత ఎక్కువ ధరలకు అమ్ముతున్నారు. రాష్ట్రంలో ధరలను అదుపు చేసే యంత్రాంగం లేక వ్యాపారుల ఇష్టారాజ్యం అవుతోంది. ఈ-కామర్స్ సంస్థల్లోనూ.. కేంద్ర ప్రభుత్వం వంట నూనెలపై సుంకాన్ని భారీగా పెంచింది. పామాయిల్, సన్ఫ్లవర్, సోయాబీన్ వంటి ముడి సరకుగా దిగుమతి చేసుకునే వంట నూనెలకు గతంలో ఎటువంటి (బేసిక్ కస్టమ్స్ డ్యూటీ) సుంకాలు లేవు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం వాటిపై 20 శాతం మేర దిగుమతి సుంకాన్ని విధించింది. అలాగే శుద్ధి (రిఫైన్డ్) చేసిన వంట నూనెలపై గతంలో 12.5 శాతం ఉన్న సుంకాన్ని 32.5 శాతానికి పెంచేసింది. దీంతో ప్రతి లీటర్ ప్యాకెట్ కు రూ.20 నుంచి రూ.30 వరకూ అదనపు భారం పడుతుంది. కేంద్ర ప్రభుత్వం విధించిన సుంకాలను అవకాశంగా తీసుకుని హోల్సేల్ వ్యాపారుల నుంచి వంట నూనెలపై సుంకాల పెంపుతో ఈ కామర్స్ (ఆన్లైన్) సంస్థలు వంట నూనెల విక్రయాలను పూర్తిగా నిలిపివేశాయి. నిత్యావసరాలపై ఇప్పటి వరకూ పోటీపడి మరీ రాయితీలు ఇచ్చిన ఆ సంస్థలు సుంకాల పెంపుతో నూనెల విక్రయాలను ఆపేశాయి. శనివారం సాయంత్రం వరకూ నిర్ణీత ధరలతో కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించిన ఈ-కామర్స్ సంస్థలు, అదే రోజు రాత్రి నుంచి అవుట్ ఆఫ్ స్టాక్ అంటూ డిస్ప్లే చేయడం గడ్డు పరిస్థితికి అద్దం పడుతుంది. ఎమ్మార్పీలు అధికంగా ఉన్న ప్రముఖ కంపెనీలకు చెందిన వంట నూనెలు మాత్రమే ఈ-కామర్స్ సంస్థలు వికయిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకోకపోతే నూనె ధరలు రెట్టింపయ్యే ప్రమాదముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పెరిగిన వంట నూనె ధరల నుంచి పేదలకు ఉపశమనం కలిగించేందుకు రేషన్ దుకాణాల ద్వారా రాయితీపై వంట నూనెలను రాష్ట్ర ప్రభుత్వం అందించాలని ప్రజలు కోరుతున్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కందిపప్పు, వంట నూనె లను సరఫరా చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చినా అదెక్కడా అమలు కావడం లేదు. నూనెల ధరలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు అంటున్నారు. అలాగే ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తే భవిష్యత్లో ధరలు పెరిగినా సామాన్య ప్రజలకు భారం లేకుండా చూడవచ్చని ప్రజలు కోరుతున్నారు.

# రేపు కనిగిరిలో

# అన్న క్యాంటీన్ ప్రారంభం

### - ప్రారంభ పనులను పరిశీలించిన శాసనసభ్యులు ఉగ్ర








**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, సెప్టెంబర్ 16**

పట్టణంలోని తీగల గొంతులో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్ బుధవారం నుంచి ప్రారంభం కానున్నట్లు శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం ప్రారంభ పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్ మూసివేసి పేదల కడుపు కొట్టిందని, తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్ ద్వారా పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. అన్న క్యాంటీన్ ఈప్రాంతంలో ఏర్పాటు చేయడంతో ఎంతోమంది పేదలకు ఉపయోగకరంగా ఉండడంతో పాటు వారి ఆకలిని తీర్చడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, తమ్మినేని వెంకట్ రెడ్డి, వాజిత అహ్మద్ భాష, లక్ష్మయ్య, నారాయణ చౌదరి, షరీఫ్, మూలే బాలిరెడ్డి, వాలిచర్ల ఎస్ఎంసి చైర్మన్ ఖాసీంభాష తదితరులు పాల్గొన్నారు.



# కొండెక్కిన కూరగాయల ధరలు..!!

**దొనకొండ సెప్టెంబర్ 16 పెన్ పవర్**

వర్షాలు ఆగాయి.. వరదలు తగ్గాయి. సామాన్యుడికి కష్టాలు పెరిగాయి. వరద నష్టం కూరగాయలపై పడింది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో మరోసారి కూరగాయల ధరలు కొండెక్కాయి. సామాన్యులు కొనే పరిస్థితి లేకుండా పోతుంది. భారీ వర్షాల కారణంగా చాలా చోట్ల పంట నష్టపోవడంతో.. దిగుబడి తగ్గింది. దీంతో కూరగాయల ధరలు మండిపోతున్నాయి.. దాదాపు అన్ని రకాల కూరగాయల ధరలు సెంచరీకి చేరువయ్యాయి. ఈసీజన్లో అందరికి అందుబాటులో ఉండే కూరగాయాలు, ఆకుకూరల ధరలు.. భారీ వర్షాల కారణంగా పెరిగిపోయాయి. ముందుముందు.. మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాపారస్థులు చెబుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇటీవల భారీ వర్షాలు కురిసాయి. దీంతో కూరగాయల సాగు దెబ్బ తీసింది. గణనీయంగా కూరగాయల దిగుబడి తగ్గింది. చాలాచోట్ల కూరగాయల తోటలు మునిగిపోయాయి. మరికొన్ని కోట్ల వరదలకు కొట్టుకుపోయాయి. ప్రస్తుతం బహిరంగ మార్కెట్ లో అన్ని రకాల కూరగాయాల ధరలు నలభై శాతం వరకు పెరిగాయి.

# భక్తిశ్రద్ధలతో మీలాద్ ఉన్ నబి పర్వదిన వేడుకలు

మహమ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు -అందంగా అలంకరించిన మసీదులు, ప్రాంగణాలు

రాత్రి 9 గంటల నుంచి మసీదులలో మహమ్మద్ ప్రవక్త జీవిత విశేషాలను వివరిస్తూ ఆధ్యాత్మిక ఉపన్యాసాలు

ముస్లింలకు ఈద్ మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలిపిన ముస్లిమేతరులు







**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 16**

మహమ్మద్ ప్రవక్త జయంతోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కొమరోలు మండలంలోని అన్ని గ్రామాలలో ముస్లింలు ఈద్ మిలాద్ ఉన్ నబి పర్వదిన వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు .ఆ సందర్భంగా మసీదులను ,ప్రాంగణాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. మహిళలు తమ ఇళ్లను కూడా శుభ్రం చేసుకుని తీపి పదార్థాలు వండి ఫాతిహాలు ఇచ్చి మహమ్మద్ ప్రవక్తకు సమర్పించారు. కాగా సోమవారం రాత్రి మసీదులలో ఇషా నమాజ్ అనంతరం ప్రత్యేక ఆధ్యాత్మిక ఉపన్యాసాల కార్యక్రమం నిర్వహించారు .ఆ సందర్భంగా మత పెద్దలు మహమ్మద్ ప్రవక్త జీవిత విశేషాలను, సమాజానికి ఆయన అందించిన సూక్తులను, బోధనలను వివరించారు. ప్రేమ, దయ, పరోపకారం ,సమాజసేవ, పేదలను ఆదుకోవడం, ఐదు పూట నవాజ్ చేయడం ,తల్లిదండ్రులను పూజించటం ,పెద్దలను గౌరవించడం, దానధర్మాలు చేయడం తదితర సద్గుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని మత పెద్దలు ఉద్బోదించారు. కొమరోలు లోని జామియా మసీదులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పేస్ ఇమామ్ లు షఫీ ఉల్లా, ఫక్రుద్దీన్ తదితర మత పెద్దలు ఆధ్యాత్మిక ఉపన్యాసాలు చేశారు .ప్రార్థనల అనంతరం భక్తులకు తీపి పదార్థాలు పంపిణీ చేశారు. మహిళలు ,యువతులు తమ ఇళ్లలోనే ఈద్ మిలాద్ ఉన్ నబి ప్రార్థనలను చేసుకున్నారు.

## జన్మదిన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్సీ తూమాటి



**వలేటివారిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 16**

రామచంద్ర పురం గ్రామానికి చెందిన సాయి కృష్ణా రెడ్డి, సవంతి రెడ్డిల కుమార్తె పర్నికా రెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకలు బెంగళూరు లోని విధ్యారణ్య పురం లో ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి . ఈ కార్యక్రమానికి ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు జిల్లాల ఎమ్మెల్సీ తూమాటి మాధవ రావు పాల్గొన్నారు . పర్నికా రెడ్డి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బాపతు మాలకొండా రెడ్డి సతీమణి లక్ష్మమ్మ పాల్గొన్నారు.

## వరదబాధితులకు, అన్న క్యాంటీన్‌కు విరాళం అందించిన టీడీపీ సీనియర్ నేత చిన్న కాశిరెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర 16**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని అర్ధవీడు మండల టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చేరెడ్డి చిన్న కాశిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి తన వంతు సహకారంగా విజయవాడ వరద బాధితులకు రూ. 5116-00 లు, గిద్దలూరు పట్టణంలో ప్రారంభించనున్న అన్న క్యాంటీన్ నిర్వహణకు రూ. 5116-00 లు చెక్కుల ద్వారా విరాళం ఎమ్మెల్యే కు అందచేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే విరాళమిచ్చిన కాశిరెడ్డిని అభినందించారు.

## న్యాయ శాస్త్రం పై అవగాహన పెంచుకోవాలి

**లోక్ అదాలత్ కమిటీ సభ్యులు మాలకొండ రెడ్డి**

**కావలి, పెన్ పవర్ సెప్టెంబర్ 16**



సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకొని న్యాయ శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు సోమవారం ప్రపంచ న్యాయ దినోత్సవం సందర్భంగా మాలకొండ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని శాస్త్రాలతో పాటు న్యాయ శాస్త్రం మీద కూడా అవగాహన పెంచుకొని న్యాయ విద్యను అభ్యసించాలని కోరారు సాంఘిక, సామాజిక న్యాయం పొం దాలి అంటే సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టబద్ధంగా జీవిస్తూ న్యాయ వ్యవస్థపై విశ్వాసం పెంచుకొని న్యాయాన్ని ధర్మాన్ని పరిరక్షించుకోవాలని కోరినారు భారతదేశంలో న్యాయ శాస్త్ర కోవిదులు రాజ్యాంగ నిపుణులు మనకు అత్యున్నతమైన న్యాయవ్యవస్థను కల్పించినారని ఆ వ్యవస్థపై అపారమైన నమ్మకాన్ని పెంచుకొని బీద ధనిక సంబంధం లేకుండా అందరికీ సమన్యాయం అందజేయాలని కోరినారు న్యాయవ్యవస్థకు వన్నె తేవాలని న్యాయమూర్తులు న్యాయవాదులను కోరారు.

## "ఫ్లేవర్స్" షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 16**

కావలి పట్టణం లోని వాయనంద ప్రెస్ వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన "ఫ్లేవర్స్" షాప్ ను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. నూతన వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని కోరుకున్నారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, జ్యోతి బాబురావు, మరియు టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సమాజ సేవ వైపు మైనారిటి హక్కుల పరిరక్షణ సమితి

**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 16**



కుల మతాలకు అతీతంగా, రాజకీయ రాగద్వేషాలు లేకుండా, వెనుక బడిన యస్టి,యస్సి, బిసి, మైనారిటి వర్గాల సమస్యలపై,వారికి సహాయ సహకారాలు అందించండంలో మైనారిటి హక్కుల పోరాట సమితి కృషిచేస్తుందని ఆ సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ అన్నారు. ప్రపంచ మానవాళి ఇస్లాం మార్గదర్శి మహమ్మద్ ప్రవక్త జన్మదినం మీలాదున్ నబి పండుగ పురస్కరించుకొని, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు యస్ యం డి ఫారుక్ షిబ్లి ఆదేశాల మేరకు మైనారిటి హక్కులపోరాట సమితి ఎర్రగొండపాలెం శాఖ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం మౌజన్ కుటుంబానికి చేయూత అందించారు. యర్రగొండపాలెం పట్టణ జామియా మసీదులో మౌజన్ సాహెబ్ గా సేవలందించిన షేక్ బడే మస్తాన్ ఆరోగ్యం క్షీణించడం వలన, ఎర్రగొండపాలెం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎర్రగొం డపాలెం శాఖ కమిటీ వారు వైద్యశాలకు వెళ్లి వారిని పరామర్శించి 3600 నగదు ఇవ్వడం జరిగింది. సోమవారం మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారుక్ షిబ్లి ఆదేశాల మేరకు యర్రగొండపాలెం మండల కమిటీ తరపున మొట్టమొదటి కార్యక్రమం, మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా చేయటం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ ఇస్మాయిల్, షేక్ ఖాసిం, షేక్ సుభాని, షేక్ ఖలీల్, షేక్ యూసుఫ్, షేక్ మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి మానవత స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సాయం



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 16**

పొదిలి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఒక పేద కుటుంబానికి ఆదుకొని తమ మానవత్వాన్ని చాటుకున్నారు పట్టణంలోని నవాబ్ మిట్ట వీధిలో నివసిస్తున్న షేక్ ఖాదర్ బి అనే మహిళ అనారోగ్యంతో సోమవారం నాడు మరణించింది ఈ విషయం తెలుసుకున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు అలాగే పేద కుటుంబానికి చెందిన ఖాదర్ బి అంతక్రియల కోసం ఆమె భర్త కు 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా కన్వీనర్ కే ఎల్ల మందారెడ్డి, మండల కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, డైరెక్టర్ ఎక్కలి శేషగిరిరావు, కార్యదర్శి బండి అశోక్, సంయుక్త కార్యదర్శి భూమా సుమంత్, మీడియా ప్రతినిధి షేక్ బాజీ కరీముల్లా, సభ్యులు షేక్ యాసిన్, ఎస్ షాహిద్, ఎద్దు నగేష్, ఎస్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వం ప్రతి ఒక్కరు తీసుకోవాలి





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 16**

భారతీయ జనతా పార్టీ సభ్యత్వం ప్రతి ఒక్కరు తీసుకోవాలని రాష్ట్ర అధికార ప్రతినిధి, జోనల్ ఇంచార్జ్ వల్లూరి జయప్రకాష్ అన్నారు. నేటికీ బాపట్ల జిల్లా నుండి దాదాపు 15 వేల పైచిలుకు సభ్యత్వ నమోదు కార్యక్రమం అయిందని ఆయన పేర్కొన్నారు బాపట్ల జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీనారాయణ నేతృత్వంలో ఇంతటి మంచి కార్యక్రమం జిల్లా మొత్తం జరగడం ఎంతో శుభ పరిణామం అని జయ ప్రకాష్ తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ కోసం బాపట్ల జిల్లా నుండి అహర్నిశలు కృషి చేస్తూ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్న జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మి నారాయణ నను రాష్ట్ర అధికార ప్రతినిధి జయప్రకాష్ అభినందించారు. పార్టీలో ముమ్మందు కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజల వెంట భారతీయ జనతా పార్టీ ఉంటుందని జయప్రకాశ్ అన్నారు. రెండు సభ్యత్వాలు తో మొదలై ఇప్పుడు దేశంలోనే నెంబర్ వన్ పార్టీగా బిజెపి పార్టీ ఉండటం హర్షించదగ్గ విషయమని జయప్రకాష్ పేరుగున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ మాజీ ఎమ్మెల్యే ధారా సాంబయ్య గారు జనరల్ సెక్రటరీ లు మండవ రామకృష్ణ సుగుణ గణేష్ బాబు బాపట్ల జిల్లా కన్వీనర్ బండారుపల్లి హేమంత్ కుమార్ జిల్లా యువ మోర్చా అధ్యక్షులు నాశన మణికుమార్ రాంపల్లి జగన్నాశాస్త్రి పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిలద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా స్వీట్లు పంపిణీ

**ఎస్ ఐ బి .నరసింహారావు**



**పెన్ పవర్ కంభం సెప్టెంబర్ 16**

కంభం పట్టణంలోని అరాఫత్ నగర్ లో ఎస్ఐ నరసింహారావు మిలద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా నిరుపేద ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు కంభం ఎస్ఐ నరసింహారావు అరాఫత్ నగర్ కు చేరుకొని 10 మంది నిరుపేద కుటుంబాలకు స్వీట్ బాక్సులు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నిరుపేద ప్రజలు మాట్లాడుతూ పండుగ సందర్భంగా మమ్మల్ని గుర్తించి స్వీట్లు పంపించిన ఎస్ఐ నరసింహారావు కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

### ఆక్రమణల తొలగింపుకు


## కూటమి ప్రభుత్వ ప్రత్యేక చర్యలపై హర్షం

ఐదేళ్ల వైసీపీ పాలన విచ్చల విడిగా కొనసాగిన ఆక్రమణలు

పెను విపత్తుల నివారణకు తప్పని ఆక్రమణల తొలగింపు...

జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో -కన్వీనర్ పెంటేల బాలాజి

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 16**



ఏపీలోనూ చెరువులు, వరద కాలువల్లో ఆక్రమణల తొలగింపునకు తెలంగాణలోని హైడ్రా తరహాలో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైతే కొత్త చట్టం తీసుకొస్తామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేయడాన్ని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో -కన్వీనర్ పెంటేల బాలాజి స్వాగతించారు. ఆక్రమణల ఫలితంగానే విజయవాడలో వరద భీవత్సవం సృష్టించిందని, భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి విపత్తులు జరగకుండా ప్రత్యేక చట్టం అవసరమని, కూటమి ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవడం శు భపరిణామన్నారు.

**ఐదేళ్ల వైసీపీ పాలనలో కొనసాగిన ఆక్రమణల పర్వం..**

ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆ పార్టీ నాయకుల ఆక్రమణల పర్వం కొనసాగిందని బాలాజి వెల్లడించారు. . అసైన్‌మెంట్ భూములు, స్థలాలు, కుంటలను ఆక్రమించిన నేతలు.. ప్రైవేటు భూములపై కన్నేశారని, వార స్థలాలను ఆక్రమించుకున్నారని ఆరోపించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు నిర్వహించిన ప్రజాసమస్యల వేదికలో సైతం అత్యధికంగా వైసీపీ నాయకుల ఆక్రమణలపైనే ఫిర్యాదు అందటం గమనార్హమన్నారు. రెవెన్యూ, గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు లేకున్నా నిర్మాణాలు గుట్టుచప్పుడు కాకుండా సాగించారని వెల్లడించారు. పట్టణ ప్రాంతాల్లో కాల్వలను ఆక్రమించి కట్టడాలు నిర్మించారని, పల్లెల్లో సాగునీటి కాల్వలు, చెరువులను ద్వంసం చేసి ఆక్రమించుకున్నారని వెల్లడించారు. ఆక్రమణలను తొలగించని పక్షంలో భవిష్యత్తులో పలు విపత్తులు సంబవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**స్పందించకుంటే పెను విపత్తే...**

కూటమి ప్రభుత్వం వెనువెంటనే స్పందించి ఆక్రమణల తొలగింపుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం వల్ల భావితరాలకు వరద ముప్పు భయం లేకుండా ఉంటుందన్నారు. వాగులు, కాల్వలు ఆక్రమించిన వారిని గుర్తించి ఇందులో పేదలకు చెందిన నిర్మాణాల విషయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశాకే తొలగించేలా చర్యలు తీసుకోనున్నారని పేర్కొన్నారు. సరైన సమయంలో కూటమి ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుందని, ప్రస్తుతం స్పందించకుంటే భవిష్యత్తులో పెను విపత్తులు సంబవించే అవకాశం ఉందన్నారు.

## ప్రభుత్వ మద్యం షాపులో చోరీ

**పొన్నూరు పెన్ పవర్ సెప్టెంబర్ 16**

పొన్నూరు పట్టణం బాపట్ల బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ మద్యం షాపులో దొంగతనం జరిగి అధిక మొత్తంలో నగదు అపహరణకు గురైన సంఘటన సోమవారం జరిగింది. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దుకాణం వెనుక భాగంలోని షట్టర్ నుంచి దొంగలు లోపలికి ప్రవేశించి ముందుగా సీసీ కెమెరాల వైర్లు కట్ చేశారని తెలిపారు. లాకర్లోని సుమారు తొమ్మిది లక్షల 50 వేల అపహరించినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పట్టణ సీఐ రవి కిరణ్ దుకాణంలో చోరీ జరిగిన తీరును పరిశీలించారు. సిబ్బందిని విచారించారు. సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే














**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 16**

వినాయక చవితి నవరాత్రులు సందర్భంగా పట్టణంలోని ముదిరాజ్ పాలెంలో స్థానిక మత్స్యకారులు ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో శాస్త్రోక్తంగా మంత్ర శ్లోకం చదువుతూ గణనాధునికి పూజలు చేసారు. తారతమ్యం భేదాలు ఇసుమంత కూడా లేని యువ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బడుగుల బంధువులా మత్స్యకారులతో కలిసి కూర్చుని పూజలు చేపట్టారు. పదవిలో ఉన్నాననే దర్పం చూపక పేదల ఇంట్లో మనిషిలా నేలపై కూర్చున్న ఎమ్మెల్యేను చూసి స్థానికులు ఆశ్చర్య వ్యక్తం చేశారు. ప్రతీ ఒక్కరినీ ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించడంతో నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. ముందుగా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కొంగల నాగరాజు ఎమ్మెల్యే కి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి పూజా కార్యక్రమం వద్దకు స్వాగతం పలికారు. పూజ అనంతరం విగ్రహ కమిటీ యువకులు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ని ఘనంగా సన్మానించారు. ముదిరాజ్ పాలెంలోని గణపతి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, స్థానిక మత్స్యకారులు పాల్గొన్నారు.

## తెలంగాణ వరద బాధితులకు మాజీ ఎంపీ మేకపాటి

# రూ.25 లక్షలు విరాళం

## సీయం రేవంత్ రెడ్డికి చెక్కు అందచేత



**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు సెప్టెంబర్ 16**

ఇటీవల వరదలతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ప్రజలు ఇబ్బందులకు గురవడంతో వారి సహాయార్థం నెల్లూరు మాజీ ఎంపీ, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు మేకపాటి రాజమోహన్ రెడ్డి రూ.25లక్షలు విరాళం ప్రకటించిన విషయం విధితమే. సోమవారం హైదరాబాద్ లో తెలంగాణ సీయం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి రూ.25లక్షల చెక్కును అందచేశారు.తీవ్ర వర్షాలు, వరదలతో ఇబ్బందులు పడిన ప్రజలందరిని ఆదుకునేలా ప్రభుత్వం కృషి చేయాలని, ప్రజాప్రతినిధులు, ప్రజలు, స్వచ్ఛంధసంస్థలు తమ వంతు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ సీయం రేవంత్ రెడ్డి మాజీ ఎంపీ మేకపాటిని శాలువాలతో ఘనంగా సత్కరించి ఆయన అందచేసిన సహాయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో వరద బాధితులను పూర్తిస్థాయిలో ఆదుకుంటున్నామని, బాధితులను ఆదుకునేందుకు ముందుకొచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు సీయం రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ ఎంపీ మేకపాటి వెంట ఆయన తనయుడు మేకపాటి పృధ్విరెడ్డి ఉన్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరికి ధన్యవాదాలు తెలిపిన

# బంగారు వ్యాపారస్తులు

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 16**

ఇటీవల కందుకూరు పెద్ద బజారులో ఉన్న గాయత్రి జ్యూయలరీలో జరిగిన దొంగతనంలో దొంగలను 24 గంటల్లోపు అరెస్టు చేయటంలో ప్రత్యేక శ్రద్ధ చూపిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి కందుకూరు ది బులియన్ మర్చంట్ అసోసియేషన్ తరపున బంగారు వ్యాపారస్తులు ఎమ్మెల్యే నాగేశ్వరరావుని కలిసి ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వ్యాపారులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి బంగారు వ్యాపారస్తులు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ఎవరికీ ఏ కష్టం వచ్చినా అది తన సొంత కష్టంలా భావించి అండగా ఉంటానని ఎమ్మెల్యే అన్నారు. వ్యాపారస్తులందరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని విలువైన వస్తువుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు..ది బులియన్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు,ప్రధాన కార్యదర్శి తుమ్మపూడి సురేష్,కోశాధికారి కాకుమాని బ్రహ్మయ్య, ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్, కోట కిషోర్,వేముల సుకుమార్ గుప్తా,అనుమాల శెట్టి శ్రీకాంత్, కాకుమాని ప్రవీణ్ కుమార్,చక్కా వెంకట కేశవరావు,చేగు శేషారావు, ఇడవలపాటి,




సునీల్,ఇస్కాల ప్రతాప్,ఆరికట్ల ప్రసాద్, కోట సురేష్,వేముల పార్ధు,గుర్రం మధు,కోట సుబ్బారావు పాల్గొన్నారు.

## నేడు విశ్వకర్మ జయంతి మహోత్సవాలు



**కనిగిరి ఆర్సి ఇంచార్జ్ పెన్ పవర్ సెప్టెంబర్ 16**


కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాచవరం సమీపంలో ఉన్న విశ్వబ్రాహ్మణ కాలనీలో మంగళవారం విశ్వకర్మ జయంతి మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్న ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం కార్యదర్శి నిమ్మకూరి మాల్యాద్రి, కనిగిరి మండలం విశ్వబ్రాహ్మణ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పత్తిపాటి బాల రంగాచారి తెలిపారు. జయంతి మహోత్సవాలలో కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ సభ్యులు కుందుర్తి గురవాచారి, ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసాచారి తదితర ప్రముఖులు పాల్గొనన్నట్లు తెలిపారు. జయంతి మహోత్సవాలలో విశ్వబ్రాహ్మణులు పాల్గొనాలని కోరారు.

## మాచవరంలో 30 ఎకరాలు సరుగుడు తోటలు దగ్ధం

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 16**

మండలంలోని మాచవరం గ్రామంలో సోమవారం సుమారు 30 ఎకరాలు సరుగుడు తోటలు దగ్ధ మయ్యాయి. ప్రమాద ఘటన వివరాలు తెలియాల్సి ఉంది. సరుగుడు తోటలు దగ్ధమవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని అగ్నిమాపకు సిబ్బంది పరిశీలించి మంటలను అదుపులోకి తెచ్చారు.

## ఎమ్మెల్యే కు రూ.50వేల చెక్కు అందజేత



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 16**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఎమ్మెల్యే ఇంటూరినాగేశ్వ రావుని సోమవారం కలిసి క్లాస్ వన్ కాంట్రాక్టర్ రామాల వెంకట కృష్ణారెడ్డి రూ .50వేల రూపాయలు చెక్కును అంద జేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన రామాల వెంకట కృష్ణారెడ్డిని ఇంటూరి నాగేశ్వరరావు అభినందించారు. దాతృత్వం చాటుకున్న దాతలు అందరికీ ఎమ్మెల్యే ఇంటూరి అభినందనలు

## రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 16**

బీజేపీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిసెట్టీ ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికార ప్రతినిధి జె వి నారయణ, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, బండారి జయప్రసాద్, మారుతి ప్రసాద్, రమేష్, ముప్పురి శ్రీనివాసులు, రామ కృష్ణ మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం, వ్యక్తి అరెస్ట్



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 16**

రాచర్ల మండలం రాచర్ల ఫారం సమీపంలో సోమవారం అక్రమంగా మద్యం తరలిస్తున్న జేపీ చెరువు గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని రాచర్ల ఎస్ఐ కోటేశ్వరరావు అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తి వద్ద నుండి 50 క్వాటర్ల మద్యం బాటిలను స్వాధీనం చేసుకున్నామని ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు. అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు



**పొన్నూరు: పెన్ పవర్సెప్టెంబర్ 16**

పొన్నూరులో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మండలంలోని చింతలపూడి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన మండపంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాధ్యతలు స్వీకరించిన జి. హాసన్




**పెన్ పవర్ త్రిపురాంతకం సెప్టెంబర్ 16**

త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జి.హసన్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. త్రిపురాంతంలో ఇప్పటివరకు సి ఐ గా పనిచేస్తున్న ఎస్ సుబ్బారావు జిల్లా కేంద్రంలో చేరారు. త్రిపురాంతకంలో చేరిన సిఐ హాసన్ గుంటూరు జిల్లాలో పనిచేస్తూ ప్రకాశం జిల్లాలోని దర్శి పోలీస్ సబ్ డివిజనల్ పరిధిలో గల త్రిపురాంతకంలో నూతన సిఐగాబాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ కార్యాలయ పరిధిలో గల కురిచేడు దొనకొండ త్రిపురాంతకం పోలీస్ స్టేషన్ల పరిధిలోగల గ్రామాల ప్రజలు సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసి సమస్యలు పరిష్కరించుకునేందుకు ఎప్పుడు ప్రజలకు పోలీస్ అధికారులు సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. అసాంఘిక కార్యకలాపాలు చట్ట వ్యతిరేక విధానాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హాసన్ అన్నారు.

## భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబి





**పొన్నూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 16**

పట్టణంలోని డఫ్ పేట ముస్లిం యూత్ ఆధ్వర్యంలో సోమవారం మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా మిలాద్ ఉన్ నబి పండుగ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా డఫ్ పేటలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, పండుగ విశిష్టతను తెలియజేస్తూ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. అంగరంగ వైభవంగా జరిగిన మదీనా ఊరేగింపులో వందలాది సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ముస్లిం యూత్ మునీర్, జాన్ సైదా, కరీం, నిజాముద్దీన్, జానీ, గౌసి, భాష, లాడెన్, సుభాని, పర్యవేక్షించారు.

## ఘనంగా ఎస్. డబ్ల్యూ. ఎఫ్. 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ఎస్ డబ్ల్యూ ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న పసుపులేటి పెంచలయ్య

**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 16**

కావలి పట్టణంలోని ఆర్టిసి డిపోలో సోమవారం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్.డబ్ల్యూ.ఎఫ్)46 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఐటీయూ కావలి పట్టణ గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య ఎస్ డబ్ల్యూ ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో నూతన కమిటీ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యత్వం పెంచు కోవాలన్నారు. యూనియన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం రీజినల్ సెంటర్ నెల్లూరులో జరిగిన ఆవిర్భావ వేడుకల్లో 10 మంది కావలి డిపో కమిటీ సభ్యులు రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ సీనియర్ నాయకులు వెంకయ్య, సెక్రటరీ సి. హెచ్. వెంకటేశ్వర్లు, కాలేషా, రోశయ్య, ఎం. ఏ. బేగ్,వలి, ఎస్.కే.ఎం.బాషా, యూ. సి. ఎం. రాజు, కే. ప్రసాద్, పులి శ్రీను, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.



### ఎర్ర జెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ సీతారాం ఏచూరికి

# సీపీఎం గుడ్లూరు మండల కమిటీ ఘననివాళి

**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 13:**

భారత కమ్యూనిస్టు ఉద్యమ ముద్దు బిడ్డ, విరామ మెరుగక అవిశ్రాంత కృషిచేసిన పోరాటయోధుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం, దేశ ప్రజలకు, కార్మిక కర్షక నిరుపేదలకు, తీవ్రని నష్టమని సీపీఎం గుడ్లూరు మండల కమిటీ కన్వీనర్ జీ.వెంకటేశ్వర్లు ఆయన సంతాప సభలో అన్నారు. శుక్రవారం నాడు గుడ్లూరు హైస్కూలు ఆవరణలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పిస్తూ విప్లవ జోహార్లు తెలియజేశారు. ఈ సంతాప సభకు సిపిఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మార్క్సిజం భారతదేశ పరిస్థితులకు వర్తింపజేసి విప్లవశక్తులను కొత్త పుంతలు తొక్కించడానికి కృషి చేసిన నిత్య శ్రామికుడు కామ్రేడ్ ఏచూరి అని కొనియాడారు. సామ్రాజ్యవాదం, రాజీలేని పోరాటాలు చేసిన పెద్ద వీరుడు కామ్రేడ్ ఏచూరి అని అన్నారు 1974లో విద్యార్థి ఉద్యమంతో ప్రారంభమైన ఆయన జీవితం అయిదు దశాబ్దాల పాటు దీక్షతో అగ్ర భాగాన నిలిచిన మహోన్నతుడు. చిన్ననాటి నుండి అధ్యయనానికి ఇచ్చిన ప్రాధాన్యతే జీవితంలో ఆయన ఉన్నత స్థాయికి ఎదగడానికి ఉపయోగపడిందన్నారు. ఎమర్జెన్సీ కాలంలో ఆనాటి





ప్రధానమంత్రి ఇందిరా గాంధీ, ఢిల్లీ జవహర్ లాల్ యూనివర్సిటీకి ఛాన్సలర్ గా ఉంది. విద్యార్థి దశలోనే, జే యన్ యూ అధ్యక్షునిగా ఉండి, ఛాన్సలర్ పదవికి మీరు అనర్హులని రాజీనామా చేయండి అని నేరుగా ఆమెకే మెమోరాండం సమర్పించిన ధీరో దాత్తు డు, ఏచూరి. యునైటెడ్ ఫ్రంట్ నుండి ఇటీవల ఇండియా బ్లాక్ వరకు వాటిని సమన్వయం చేయటంలో ఏచూరి కృషి భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. 12 సంవత్సరాలు రాజ్యసభ సభ్యునిగా, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకున్నారు. అలాంటి మహోన్న వ్యక్తి చనిపోవడం భారతదేశపు తీరని లోటు. వారి ఆశయ సాధన జరిగే ప్రజా ఉద్యమాలకు అండగా నిలిచి, మతోన్మాద ఆగడాల ను ఎదిరించి పోరాటం చేయడమే ఆ విప్లవ యోధునికి ఇవ్వాలని సిపిఎం నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి జి స్టాలిన్, నాయకులు, దామా కిష్టయ్య, కొమరగిరి అంజయ్య, ఎం వెంకటేశ్వర్లు, ఎస్.కె ఖాదర్బాషా, నేలటూరి, పాలకుర్తి నాగేశ్వరరావు, ఐద్వా మండల కార్యదర్శి, సుంకర విజయలక్ష్మి, జంగాల గోపాల్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి నగర్‌లో బిజెపి సభ్యత్వ కార్యక్రమం



**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 16**

భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం అధ్యక్షతన కావలి మున్సిపాలిటీ పరిధిలోని గాయత్రీ నగర్ లో భారతీయ జనతా పార్టీ సభ్యత డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టు బోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా సెప్టెంబర్ 1 నుండి ప్రారంభమైన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కావలి పట్టణంలో విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పట్టణంలోని ప్రతి బూతు స్థాయిలో 200 మంది సభ్యత్వాలు చేయించాలి అనే లక్ష్యంతో కృషి చేస్తున్నామని తెలిపారు. సభ్యత్వాలు నమోదును మొబైల్ ఫోన్ ద్వారా 8800002024 నెంబర్ కు మిస్ కాల్ ఇచ్చి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కావలి మున్సిపాలిటీ పరిధిలో ప్రతి కార్యకర్త విస్తృతంగా పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో విజయవంతం చేయాల్సిందిగా కోరారు. జాతీయ భావజాలం బీజేపీ లోనే ఎక్కువగా ఉందని తెలిపారు. సిద్ధాంత ప్రాతిపదికన సభ్యత్వ నమోదు చేసే ఏకైక పార్టీ బిజెపి అని తెలిపారు. దేశం కోసం ధర్మం కోసం ప్రతి ఒక్కరూ బిజెపిలో సభ్యత్వం చేసుకోవాలని కోరారు. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడు దేశ భద్రతకు, గౌరవానికి కట్టుబడి ఉంటుందని తెలిపారు. భారతీయ జనతా పార్టీలో చేరి దేశం బలోపేతం కావడానికి మద్దతు ఇవ్వాలని కోరారు. భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందించడానికి మీ వంతు సహకారం అందించేందుకై భారతీయ జనతా పార్టీ కుటుంబంతో కలిసి నడవాలని కోరారు. భారతీయ జనతా పార్టీ కేవలం సభ్యుల సంఖ్యను పెంచడమే కాకుండా దేశాన్ని బలోపేతం చేయడం కోసం కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ కుటుంబంలో చేరి 2047 నాటికి మన దేశాన్ని అభివృద్ధి చేయడంలో మీ అపురూప సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్ ,కూరాకుల సవింద్ర , పట్టణ కోశాధికారి ఎం కృష్ణ, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు తూమాటి తిరుపతి స్వామి, దేవండ్ల రాకేష్, గుడిపల్లి ప్రసన్న, మేదరమెట్ల మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

### మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా

## ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 16**

మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా కావలి పట్టణంలోని జెండా చెట్టు వద్ద నుంచి ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీలో ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ ఐకాన్ సెంటర్ వరకు ముస్లిం సోదరులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాతృత్వం, క్రమశిక్షణ,శాంతి, సోదర భావాలతో మనుగడ సాగించడం దైవత్వంతో సమానమని అన్నారు. దివ్య ఖురాన్ బోధనలతో మానవాళిని ప్రభావితం చేసి సమాజాన్ని హింస, ద్వేషాల నుంచి విముక్తి చేసి శాంతివైపు నడిపిన మహోన్నత వ్యక్తి మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ “మిలాద్ – ఉన్ – నబీ” శుభాకాంక్షలు తెలిపారు.ఆయన చూపిన శాంతి, ఐక్యత, మానవతా మార్గాల నుంచి స్ఫూర్తిని పొందుదాం అని పేదలకు, నిస్సహాయులకు అండగా నిలుద్దాంమన్నారు.

### బంగారు పథకాల విజేతకు

## గునుపూడి దంపతుల ఘన సత్కారం

**పొదిలి, వెన్ పవర్ సెప్టెంబర్ 16**

అంతర్జాతీయ స్థాయిలో జరిగిన స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొని మూడు బంగారు పథకాలు సాధించే, భారతదేశానికి పేరు ప్రతిష్టలు తెచ్చిన జి శ్రీనివాసరావుకు ఆదివారం రాత్రి పొదిలిలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, ఆయన సతీమణి మాజీ ఎంపిటిసి మాధవి ఘనంగా సత్కరించారు అలాగే శ్రీనివాసరావుకు గునుపూడి భాస్కర్, మాధవి దంపతులు నగదు బహుమతిని కూడా అందజేశారు బంగారు పథకాల విజేత శ్రీనివాసరావు నేపాల్ లో జరిగిన స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొనేందుకు అప్పట్లో గునుపూడి భాస్కర్ తనవంతుగా కొంత నగదు సాయం అందించారు ఈ సందర్భంగా మునుపూడి భాస్కర్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాధించి, భారతదేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలల విస్తరించేలా కృషిచేసిన శ్రీనివాసరావు భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి,



యావత్ భారత దేశం గర్వించేలా గట్టి కృషి చేయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, పొదిలి పట్టణ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు సోమిశెట్టి శ్రీదేవి, సోమిశెట్టి చిరంజీవి, సామి రాజా, ఎద్దు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొమరోలు నూతన ఎస్సైగా వెంకటేశ్వర్లు నాయక్

### కొమరోలు ఎస్సైగా పనిచేస్తున్న మధుసూదన్ రావు ను వెలిగొండ స్టేషన్కు బదిలీ

### నూతన ఎస్ఐ రాక కోసం ఎదురుచూస్తున్న పోలీసులు



**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 16**

కొమరోలు నూతన ఎస్సైగా ఎం వెంకటేశ్వర్లు నాయక్ ను నియమిస్తూ జిల్లా ఎస్పీ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు.కొమరోలు ఎస్సైగా పనిచేస్తున్న కే మధుసూదన్ రావు ను వెలిగండ్ల మండల పోలీస్ స్టేషన్కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో జిల్లా విఆర్ ఉన్న ఎం వెంకటేశ్వర్లు నాయక్ ను కొమరోలుకు ఎస్సైగా బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఉత్తర్వులు జారీ చేశారు. నూతన ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ రాక కోసం స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎదురుచూస్తున్నారు. అయితే 17వ తేదీ మంగళవారం కావడంతో 18 వ తేదీ లేదా ఆ తర్వాత రోజైనా వెంకటేశ్వర్లు నాయక్ కొమరోలు ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తారని భావిస్తున్నారు.

## గిద్దలూరులో ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు..



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర 16**

గిద్దలూరు లో జమాయత్ ఇస్లామిక్ హింద్ ఆధ్వర్యంలో స్టార్ టింబర్ డిపో నందు మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఇస్లాం యొక్క చివరి ప్రవక్త ముహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని ఈద్ మిలాద్–ఉన్–నబీ లేదా ఈద్–ఎ–మిలాద్‌గా జరుపుకుంటారని మిలాద్ ఉన్ నబీ విశిష్టత గురించి మహమ్మద్ ప్రవక్త జీవిత పరిచయ కార్యక్రమం కూడా ఏర్పాటు చేసి మహమ్మద్ ప్రవక్త జీవిత త్యాగాలు , ప్రపంచ మానవాళికి ఆయన అందించిన శాంతి సందేశాల ,మానవ వాలి జీవిత విధానం గురించి పరమ పవిత్ర గ్రంథం అయిన పవిత్ర ఖురాన్ అవతరణ ,సందేశం గురించి విపులంగా షేక్.ఖదీర్ భాష తెలిపారు. ఈ కార్యక్రమం కు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్.జె.వి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త మానవవాళికి గొప్ప సందేశం ఇచ్చారని భారత దేశంలో కుల మత తారతమ్యాలు లేకుండా అందరూ కలిసిమెలిసి జీవిస్తున్నారని మహమ్మద్ ప్రవక్త సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఆయన మార్గంలో ముందుకు నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత హౌసింగ్ ఎ ఈ గోరంట్లయ్య , విశ్రాంత హడ్ మాస్టర్ సత్య నారాయణ మాజీ సర్పంచ్ అబ్దుల్ రఖీబ్, చిన్న మసీద్ మత గురువు ఉస్మాన్, ముస్లిం పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పెదలంకలో 40 కుటుంబాలకు నిత్యవసరాలు పంపిణీ.

### – లిటిల్ హార్ట్స్ ఇంగ్లీష్ మీడియం స్కూలు విద్యార్థుల చేయూత.

**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 16:**

కృష్ణానది వరదల సందర్భంగా పలు ఇబ్బందులు ఎదుర్కొన్న భట్టిప్రోలు మండలం పెదలంక గ్రామంలోని 40 కుటుంబాలకు మండల కేంద్రమైన చెరుకుపల్లి లిటిల్ హార్ట్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కు చెందిన విద్యార్థులు రూ 17వేలు సమకూర్చుకుని తోడ్పాటు నం దించడంతో 40



కుటుంబాల వారికి నిత్యవసర సరుకులు అందించడం జరిగిందని హై స్కూల్ కరస్పాండెంట్ చింపిరి పార్థసారథి తెలిపారు.సోమవారం సాయంత్రం పెదలంక సచివాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో 40 కుటుంబాలకు వరద బాధితులకుచేయూతను అందించారు. బాధితులకు సహాయం గా వంటనూనె, కందిపప్పు, చింతపండు తదితర వస్తువులను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమం లో లిటిల్ హార్ట్స్ హై స్కూల్ సిబ్బంది, పెదలంక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డిని సైడ్ చేసినట్టేనా...

**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ కర్నూలు, సెప్టెంబర్ 16**

రాయలసీమలో వైసీపీకి అంతో ఇంతో మర్యాద నిలిపిన జిల్లా అంటే ఉమ్మడి చిత్తూరు జిల్లా అని చెప్పవచ్చు. గత ఎన్నికల్లో ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు రెండు ఎంపీ స్థానాలు గెలిచిన జిల్లా చిత్తూరు ఒక్కటే.. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నుంచి నలుగురు ఎంపీలు గెలిస్తే అందులో ఇద్దరు ఈ జిల్లా నుంచే గెలిచారు. ఇక జిల్లా నుంచి గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలు ఒక ఫ్యామిలీ వారే.. పుంగనూరు నుంచి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె నుంచి ఆయన సోదరుడు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డిలు మెజార్టీలు గణనీయంగా తగ్గినా గట్టెక్క గలిగారు. రాజంపేట ఎంపీగా గెలిచిన మిధున్‌రెడ్డి కూడా పెద్దిరెడ్డి వారసుడే.జగన్ అధికారంలో ఉన్న అయిదేళ్లు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పెత్తనం ఒక రేంజ్లో నడిచింది. రాయలసీమ జిల్లాల్లో అనధికార సీఎంగా ఆయన చెలామణి అయ్యారు. అలు ప్రభుత్వంలో నెంబర్ టూగా ఫోకస్ అయ్యారు. అలాంటాయనికి జగన్ జిల్లాలో ఊహించని షాక్ ఇచ్చారు. నిజంగా పార్టీ పునర్మిణాంపై దృష్టి సారించారో? లేకపోతే ఇంకే లెక్కలు వేసుకున్నారో కాని జిల్లాలో పరాజయం పాలైన నేతలకు పార్టీలో కీలక పదవులు కట్టబెట్టారు. తన నమ్మిన బంటు అయిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఇప్పటికే రాష్ట పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చి సొంత పార్టీలోనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఉండవల్లి ప్యాలెస్‌లో చిత్తూరు జిల్లా నాయకులతో భేటీ అయిన జగన్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉండమని అదేశాలు ఇచ్చారంట. జిల్లా వైసీపీ శ్రేణులతో పెద్దాయనగా పిలిపించుకునే పెద్దిరెడ్డికి అది మింగుడుపడటం లేదంటున్నారు. జగన్ లెక్కల వెనుక కారణమేంటని ఆరా తీస్తే ఆసక్తికర విషయాలు బయటపడుతున్నాయి. పెద్దిరెడ్డి అనుచరులను టార్గెట్ చేసుకుని వారి వల్ల ఓటమి పాలయ్యామని జగన్‌కు ఫిర్యాదులు చేస్తున్నారంట జిల్లా నేతలు.జిల్లాలోని దాదాపు ప్రతి నియోజకవర్గంలో పెద్దిరెడ్డికి సొంత కేడర్ ఉంది. సొంత పార్టీలో తనకు నచ్చని నేతలను ఓడించడానికి పెద్దిరెడ్డి తన సైన్యాన్ని ఉపయోగించారన్న ఆరోపణలున్నాయి. ఆ క్రమంటో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎన్నికల తర్వాత పెద్దిరెడ్డి అనుచరుడు అయిన ఎర్రవారిపాల్యం మండలానికి చెందిన ఎమ్మార్సీ రెడ్డి అనే నేతను పార్టీ నుంచి సస్పెండ్ చేయించారు. ఆయన ఎన్నికల్లో తనకు వ్యతిరేకంగా పనిచేసాడని అరోపించారు. అయితే ఆ నాయకుడు పార్టీ నుంచి సస్పెండ్ అయినప్పటికీ పెద్దిరెడ్డితో కనిపిస్తుండటం విశేషం. నగరి నియోజకవర్గంలో రోజా కంటే ముందు నుంచి పార్టీలో ఉంటు పార్టీ కోసము పనిచేసిన కేజే కూమార్ ,అయన



భార్య నగరి మాజీ మున్సిపల్ చైర్మన్ శాంతిని కూడా పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ జిల్లా పార్టీ అధ్యక్షుడు అయిన ఎమ్మెల్సీ భరత్ ప్రకటన విడుదల చేశారు. 2014 నుంచి 19 మధ్యకాలంలో కేజే కుమార్ భార్య నగరి మున్సిపల్ చైర్ పర్సన్ గా పనిచేశారు. అదే సమయంలో పలుసార్లు ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో వారు అరెస్టయ్యారు. అయితే 2019 తర్వాత రోజా వారిని పట్టించుకోవడం లేదని విమర్శలు వచ్చాయి. కుటుంబ పెత్తనము జరుగుతుందని అసమ్మతి నాయకులు విమర్శించారు.రోజాకు టికెట్ ఇవ్వవద్దని డిమాండ్ చేసిన వారిలో కేజే కుమార్ దంపతులు కూడా ఉన్నారు. అయితే రోజా వ్యతిరేక నేతల్లో అందరూ వైసీపీని వీడినా ఆ దంపతులు మాత్రం జగన్‌పై అభిమానంతో పార్టీలోనే కనసాగుతూ వచ్చారు. ఎన్నికల ఫలితాల తర్వాత కెజె కూమార్ భార్య శాంతి ఏకంగా నగరికి శని వదిలి పోయిందని సెల్ఫీ వీడియో పెట్టడం కూడా అప్పట్లో సంచలనం రేపింది. ఆ క్రమంలో పార్టీ సమావేశంలో రోజాకు మద్దతుగా చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్ధిగా పోటీ చేసి ఓడిపోయిన విజయానందరెడ్డి కూడా మాట్లాడటంతో ఇప్పుడు కుమార్ దంపతులను సస్పెండ్ చేశారంట.అలాగే చిత్తూరులో కూడా తనకు వ్యతిరేకంగా పనిచేసాడని పెద్దిరెడ్డి అనుచరుడు మొదలియార్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ అయిన బుల్లెట్ సురేష్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరారంట.. వారితో పాటు మరికొంత మంది పెద్దిరెడ్డి అనుచరుల పేర్ల లిస్టును కూడా పార్టీ ఆఫీసులో సమర్పించారంట. వారి విషయంలో కూడా త్వరలో నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది.మరో వైపు పలమనేరు మాజీ ఎమెల్యే వెంకటేగౌడ కూడా తనకు కో అపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రెడ్డెమ్మ తో పాటు జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు ఎన్నికలలో సహాకరించలేదని జగన్ ఫిర్యాదు చేశారంట. అయితే వీరిలో రెడ్డెమ్మది పెద్దిరెడ్డి వర్గం కాగా శ్రీనివాసులు మాత్రం భారతి సిఫార్సుతో పదవి తెచ్చుకున్న వ్యక్తి .. కుప్పంతో పాటు రాష్ట వ్యాప్తంగా చంద్రబాబుకు సింపతీ ఇమేజ్ పెరగడానికి సెంథిల్ లాంటి వ్యక్తులు వ్యవహారించిన తీరు కారణమని పార్టీ సమావేశంలో చర్చించుకున్నారంట.అయితే జిల్లాలో ఒవర్ యాక్షన్ చేసి పార్టీ ఇమేజ్ దెబ్బతీసిన వారిలో ఎక్కువ మంది పెద్దిరెడ్డి అనుచరులు ఉన్నారని సమావేశంలో పాల్గొన్న నేతలు అభిప్రాయపడ్డారంట. తిరుపతిలో టీటీడీ మాజీ సభ్యుడు ,పెద్దిరెడ్డి అనుచరుడు అయిన పోకల అశోక్ కూమార్ వర్గానికి చెందిన వారు జనసేనకు అనుకూలంగా పనిచేశారని అధిష్టానానికి ఫిర్యాదులు వెళ్లాయంటున్నారు. అందుకే పార్టీ సలహాదారులు ,సీనియర్లు అంతా కలిసి జిల్లాలో పార్టీ పునర్నిర్మాణ బాధ్యతను పెద్దిరెడ్డి మీదాపెట్టాలని నిర్ణయించారంట.వల్ల పార్టీ నష్ట పోయిందే వారే పార్టీని సెట్ చేయాలని జగన్ పేర్కొన్నట్లు తెలిసింది. అందుకే పెద్దిరెడ్డి జిల్లా పార్టీ బాధ్యతలు అప్పగించారంట .. అదే సమయంలో జూనియర్ అయిన చెవిరెడ్డికి కీలకమైన పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వడం కూడా ఇప్పుడు పార్టీలో చర్చగా మారింది .. కేవలం పెద్దిరెడ్డి స్థాయిని తగ్గించడానికి ఈ విధంగా చేస్తున్నారని అంటున్నార ..మొత్తం మీదా ఓటమి పాలైనా పార్టీలో తమదే పైచేయి అని రోజా, చెవిరెడ్డిలు నిరూపించుకున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే మాట్లాడకుండా ఉండలేని రోజాకు పార్టీ అధికార ప్రతినిధి పదవి ఇవ్వక పోవడం కూడా అమెను గీత దాటవద్దని హెచ్చరించడానికే అంటున్నారు? ఇటీవల వరద ప్రాంతాలకు వెళ్లకుండా అక్కడ సహాయక చర్యల గురించి మాట్లాడిన రోజా.. చంద్రబాబు, పవన్, లోకేశ్‌లపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. అయితే వారిపై రోజా చేసిన వ్యాఖ్యలు పార్టీకి మైనస్‌గా మారాయని వైసీపీ శ్రేణులు మండిపడుతున్నాయి.ఆ నోటి దూకుడు కారణంగానే రోజాకు అధికారప్రతినిధి పదవి దూరమైందంటున్నారు. మరోవైపు చంద్రబాబు కుటుంబంపై విమర్శలు చేసిన శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యుడు బియ్యం మధుసూదన్‌రెడ్డితో పాటు మిగతా నాయకులను సైలెంట్ గా ఉండమని పార్టీ పెద్దలు హెచ్చరించారంట. మొత్తం మీదా పెద్దిరెడ్డిని జిల్లా పార్టీ బాధ్యతలకు పరిమితం చేయడంపై అయన అనుచరులు సీరియస్ గా ఉన్నారంట. మొత్తానికి అలా సాగిపోతుంది ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ రాజకీయం.

## వైఎస్ఆర్‌సీపీకి నాయకుల సమస్య



**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ నెల్లూరు,సెప్టెంబర్ 16:**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులుగా భూమన కరుణాకర్ రెడ్డి, రోజాలతో పాటు యాంకర్ శ్యామలను నియమించారు. ఈ నియామకాలు చూసి వైసీపీ నేతల్లో చాలా మంది ఆశ్చర్యం వేసింది. పెద్ద నోరున్న కొడాలి నాని, అంబటి రాంబాబు, గుడివాడ అమర్నాథ్ సహా ఎంతో మంది నేతల్ని కాదని రాజకీయాల నుంచి విరమించుకుంటానని చెప్పి కుమారుడికి టిక్కెట్ ఇప్పించుకున్న భూమన కరుణాకర్ రెడ్డికి చాన్సివ్వడం వెనుక ఏ కారణాలు ఉన్నాయో చాలా మందికి అర్థం కాలేదు. ఇక యాంకర్ శ్యామల పార్టీ తరపున మాట్లాడితే సీరియస్ గా తీసుకునేవాళ్లు ఎవరు ఉంటారని.. ఆమెకు మరో బాధ్యత ఇచ్చినా బాగుండేదన్న వాదన కూడా ఉంది. ఇక రోజాను ఒప్పించడానికి నగరిలో ఆమె చెప్పిన వారందర్నీ పార్టీ నుంచి తొలగించాల్సి వచ్చింది. అంటే వీళ్లను ఒప్పించడానికి కూడా వైసీపీ హైకమాండ్ ఎంతో కష్టపడిందన్న మాట. ఇరవై ఆరు జిల్లాలకు అధ్యక్షులు ఉన్నారో లేరో తెలియని పరిస్థితి ఉంది. పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత జిల్లాలు, నియోజకవర్గాల్లో కనిపస్తున్న నేతలే కరవయ్యారు. దీంతో మందు జిల్లాల పార్టీ సారధుల్ని మార్చుకుని.. ఉన్న వారిని యాక్టివ్ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. చివరికి ఉమ్మడి చిత్తూరు జిల్లాకు పెద్దిరెడ్డి ని ఖరారు చేశారు. ఆయన ఎప్పుడో మూడు దశాబ్దాల క్రితమేకాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా చేశారు. మళ్లీ ఇప్పుడు అదే పదవి అంటే ఆయన ఎంత ఉత్సాహంగా పనిచేస్తారో తెలియదు కానీ.. ఆయనను ఒప్పించడానికి కూడా తంటాలు పడాల్సి వచ్చిందని అంటున్నారు. ఇక నెల్లూరు .. కర్నూలు.. అనంతపురంసహా అన్నిజిల్లాల్లోనూ నాయకత్వ సమస్య ఉంది. కాస్త ప్రజల్లో పలుకుబడి ఉన్నవాళ్లను నియమించాలని జగన్ అనుకుంటున్నారు. వైసీపీ తరపున పోటీ చేసి ఓడిపోయిన వారిలో సగంమందికిపైగా నియోజకవర్గాలకు వెళ్లడం లేదు. నియోజకవర్గాలు మారిన వారు.. తమకు పాత నియోజకవర్గాలలే కావాలని అంటున్నారు. పోటీ చేసిన నియోజకవర్గాల్లో పని చేయడం లేదు. ఆ విషయంలో జగన్ ఎలాంటి స్పష్టత ఇవ్వడంలేదు. ఒక్క జోగి రమేష్ కు మాత్రం మళ్లీ మైలవరం బాధ్యతలు ఇచ్చారు. మిగతా వారు తమ విషయంలో మళ్లీ నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు. ఏమీ సమాధానం రాకపోవడంతో పని చేసుకునేవారు కూడా కరవయ్యారు. అంతే కాదు.. అనేక మంది నేతలు ఆజ్ఞాతంలోకి వెళ్లారు. అధికారంలో ఉన్నప్పుడు ఇష్టం వచ్చినట్లు గా మాట్లాడిన వాళ్లు, తిట్లు తిట్టిన వారు భయంతో దూరంగా ఉంటున్నారు.మరోవైపు వైసీపీ ద్వితీయ శ్రేణి క్యాడర్ అంతా ఇతర పార్టీల వైపు వెళ్తోంది. జగన్ పిఠాపురం పర్యటనకు వెళ్తే పట్టు మని రెండు వందల మందిని కూడా జన సమీకరణ చేయలేకపోయారని అంటున్నారు. శ్రీకాకుళం నుంచి నెల్లూరు జిల్లా వరకు వైసీపీ క్యాడర్ అంతా కూటమి పార్టీల్లో ఎక్కడ చోటు దొరికితే అక్కడ చేరిపోదామనుకుంటున్నారు. అధికారంలో ఉన్నప్పు?డు వ్యవహరించిన విధానంతో తాము ఎక్కడ ఇప్పుడు అధికార పార్టీకి టార్గెట్ అవుతామో అన్న భయంతోనే ఎక్కువ మంది పార్టీకి దూరమవుతున్నారు. అందుకే పార్టీని గాడిలో పెట్టుకోవాలంటే జగన్ చాలా కష్టపడాల్సి ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

## కిరణ్ కుమార్ రెడ్డికే కమలం పగ్గాలు



**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ తిరుపతి, సెప్టెంబర్ 16:**

ఏపీ ప్రభుత్వ భాగస్వామి బీజేపీ భవిష్యత్ రాజకీయాలకు పక్కా స్కెచ్ వేస్తోంది. రాష్ట్రంలో బలపడాలని ఆశిస్తున్న కమలనాథులు కీలకమైన రెడ్డి సామాజికవర్గంపై ఫోకస్ చేశారంటున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో బలమైన ముద్ర వేయాలంటే రెడ్డిల మద్దతు అవసరమని భావిస్తున్న కాషాయదళం? మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిని రంగంలోకి దింపాలని చూస్తోందని టాక్ వినిపిస్తోంది. రాయలసీమకు చెందిన కిరణ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్ర చివరి ముఖ్యమంత్రి.రాష్ట్ర విభజన తర్వాత పదేళ్ల పాటు రాజకీయాలకు కాస్త దూరంగా వ్యవహరిస్తూ వచ్చిన కిరణ్‌కుమార్‌రెడ్డి? పార్లమెంట్ ఎన్నికల ముందు బీజేపీలోకి ఎంట్రీ ఇచ్చారు. రాజంపేట నుంచి లోక్‌సభకు పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఒకవేళ ఆయన గెలిస్తే కేంద్ర మంత్రి అయ్యేవారని? కానీ, ఫలితం వేరేలా వచ్చినందున ఆయన సేవలను పార్టీకి వాడుకోవాలని చూస్తున్నారని చెబుతున్నారు.ప్రస్తుతం ఏపీ బీజేపీ చీఫ్‌గా ఉన్న పురందేశ్వరి స్థానంలో కిరణ్‌కుమార్‌రెడ్డికి ఏపీ బీజేపీ చీఫ్ బాధ్యతలు అప్పగించాలని కలమనాథులు ప్లాన్ చేస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పురందేశ్వరి పదవీకాలం త్వరలో పూర్తికానుండటం, ప్రస్తుతం ఆమె ఎంపీగా ఉండటం వల్ల ప్రత్యామ్నాయంగా కిరణ్‌కుమార్‌రెడ్డికి అవకాశమివ్వాలని చూస్తున్నారని అంటున్నారు. పైగా కిరణ్‌కుమార్‌రెడ్డి సొంత సామాజికవర్గాన్ని ఆకట్టుకోవాలని ఇప్పటికే ప్లాన్ చేస్తున్న బీజేపీ, కిరణ్‌కు ఇష్టం లేకపోయినా పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలనే పట్టుదల ప్రదర్శిస్తున్నట్లు చెబుతున్నారు.ఏపీ రాజకీయాల్లో కులాల ప్రభావం ఎక్కువ. ఒక్కో సామాజికవర్గం ఒక్కో పార్టీతో ర్యాలీ అవుతుంటుంది. కమ్మ సామాజికవర్గం టీడీపీతోను, కాపులు జనసేనతోను, రెడ్డిలు వైసీపీకి మద్దతుగా ఉంటారనే ప్రచారం ఉంది. ఐతే గత ఎన్నికల్లో రెడ్డి సామాజికవర్గం అసంతృప్తితో వైసీపీకి దూరం జరిగిందని విశ్లేషణలు ఉన్నాయి. 2019 ఎన్నికల్లో వైసీపీకి వెన్నుదన్నుగా నిలిచిన రెడ్డి సామాజికవర్గం? 2024లో దూరం జరగడం వల్ల ఆ సామాజికవర్గం ప్రభావం ఎక్కువగా ఉండే రాయలసీమలో వైసీపీ ఘోరంగా దెబ్బతిన్నదని అంటున్నారు.రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 50కి పైగా నియోజకవర్గాలు ఉండగా, కేవలం ఏడు చోట్లే వైసీపీ గెలిచింది. దీంతో రెడ్డిల్లో అసంతృప్తిని క్యాష్ చేసుకోవాలని చూస్తున్న బీజేపీ?. కిరణ్‌కుమార్‌రెడ్డికి ఆ బాధ్యతలు అప్పగించాలని చూస్తోందంటున్నారు. రెడ్డి సామాజికవర్గం బీజేపీతో చేతులు కలిపితే.. భవిష్యత్‌లో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదగొచ్చని బీజేపీ వ్యూహంగా చెబుతున్నారు.ఇక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే బీజేపీకి రెడ్డి సామాజికవర్గం నాయకత్వం వహించేది. రాష్ట్ర విభజన తర్వాత బీజేపీకి నలుగురు నేతలు రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేస్తే అందులో ఇద్దరు కాపు, ఇద్దరు కమ్మ సామాజికవర్గ నేతలు? దీంతో ఈ సారి రెడ్డి సామాజికవర్గం నేతలకు అవకాశం ఇవ్వాలని బీజేపీ అగ్ర నాయకత్వం ఆలోచిస్తోందంటున్నారు. అదేసమయంలో ఇప్పటివరకు అధ్యక్షులుగా పనిచేసిన వారంతా కోస్తా ప్రాంతానికి చెందిన నేతలే? ఈ పరిస్థితుల్లో ఇటు సామాజిక న్యాయం, అటు ప్రాంతీయ సమీకరణలతో రాయలసీమకు చెందిన రెడ్డి నేతను బీజేపీ అధ్యక్షుడిని చేయాలని ప్లాన్ చేస్తోందంటున్నారు.ఆ వర్గంలో బలమైన నేతగా ఉన్న కిరణ్‌కుమార్‌రెడ్డి అయితే తమ వ్యూహం ఫలిస్తుందని బీజేపీ పెద్దల ఆలోచనగా చెబుతున్నారు. ఇదే సమయంలో ప్రస్తుత బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి సేవలను ఏ విధంగా వాడుకోవాలనే అంశంపైనా బీజేపీ దృష్టిపెట్టిందంటున్నారు. పురందేశ్వరి నాయకత్వంలో టీడీపీతో పొత్తు కుదరడంతోపాటు 8 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాల్లో గెలవడాన్ని చాలా ప్రాధాన్యంగా తీసుకుంది పార్టీ. ఆమెను రాష్ట్ర పార్టీ చీఫ్‌గా తప్పిస్తే మరో కీలక బాధ్యత అప్పగించొచ్చని అంటున్నారు. మొత్తానికి రాష్ట్రంలో బలమైన రాజకీయ శక్తిగా ఎదగాలనే ఆలోచనతో బీజేపీ పెద్ద స్కెచ్చే వేస్తోందంటున్నారు.

## 45 మంది కార్పొరేటర్లు టీడీపీ గూటికి



**స్టాఫ్‌రిపోర్టర్ పెన్‌పవర్ నెల్లూరు, సెప్టెంబర్ 16:**

కష్టకాలంలో వారంతా పార్టీ వెన్నంటే ఉన్నారు అధికారంలోకి వచ్చేందుకు ఐదేళ్లపాటు తీవ్రంగా శ్రమించారు. గత ప్రభుత్వ లోపాలను ఎండగడుతూ.. అప్పటి అధికార పార్టీకి వ్యతిరేకంగా పోరాడి కేసులు పెట్టించుకున్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే కష్టాలు నుంచి గట్టెక్కుతామని భావించారు. అయితే వారి ఆశలు అడియాశలవుతున్నాయి. గతంలో అధికార పార్టీలో ఉన్న వారంతా ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలోకి వలస వస్తున్నారు. దీంతో తెలుగు తమ్ముళ్లు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పుడు కూడా వారి పెత్తనమే భరించాలా అని నాయకుల్ని నిలదీస్తున్నారు. ఇంతకీ ఆ పరిస్థితి ఎక్కడంటారా?నెల్లూరు జిల్లాలో గత అయిదేళ్లు వైసీపీ పెత్తనమే నడిచింది. జిల్లాలో పదికి పది అసెంబ్లీ స్థానాలు వైసీపీ దక్కించుకుంది. నెల్లూరు నగరపాలక సంస్థలో ఉన్న 54 మంది కార్పొరేటర్లు వైసీపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నవారే.. అప్పట్లో తెలుగుదేశం పార్టీలో ఉన్న నాయకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అనేక సార్లు ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలు చేసి కేసుల పాలయ్యారు. ప్రత్యర్ధుల వేధింపులు తట్టుకోలేక పలువురు సొంతూళ్లు వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లి దాక్కోవాల్సి వచ్చింది.అలాంటి వారి ఎదురుచూపులు ఫలించి 2024లో జరిగిన ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చింది. దీంతో తమకు మంచి రోజులు వచ్చాయని తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. అయితే ఆ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడిచిన ఆ పార్టీ నేతలు నిరాశనిస్పృహల్లోనే కనిపిస్తున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చేందుకు సాయశక్తులా ప్రయత్నించిన తమకు సరైన గుర్తింపు లేదని వాపోతున్నారు. మరో పక్క వైసీపీ నేతలు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు క్యూలు కడుతుండటం వారిని మరింత కలవరపరుస్తోంది.రాష్ట్రంలో అధికారం మారినప్పటి నుంచి అంత కాలం పెత్తనం చెలాయించిన వైసీపీ నేతలు పక్కచూపులు చూడటం మొదలుపెట్టారు. గెలిచిన టీడీపీ ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలతో టచ్‌లోకి వెళ్లి పార్టీ మారడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. మంచి సమయం చూసుకొని అధికారికంగా సైకిల్ ఎక్కేందుకు ముహూర్తాలు సిద్ధం చేసుకున్నారు. అయితే పార్టీలో చేరేందుకు టీడీపీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడంతో మూడు నెలలపాటు ఎదురుచూపులు తప్పలేదు.ఇటీవలే ఇతర పార్టీ నేతలను ముఖ్యంగా వైసిపి నేతలను పార్టీలో చేర్చుకునేందుకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో వైసీపీలో ఉన్న నేతలు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుర్చుకునేందుకు సిద్ధమయ్యారు. నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలో ఉన్న 54 మంది కార్పొరేటర్లలో సుమారు 45 మంది పైగా తెలుగుదేశం పార్టీలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని సమాచారం. మరొక పక్క ఆర్యవైశ్య సంఘం నేత ముక్కాల ద్వారకానాథ్ కూడా తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు.ఇప్పటికే ఓసారి మంత్రి నారాయణ ద్వారా ద్వారకానాథ్ చేసిన ప్రయత్నాలు ఓ కొలిక్కి వచ్చాయంట. ఏడు మంది కార్పొరేటర్లతో కలిసి ముక్కాల ద్వారకానాథ్ విజయవాడలోని మంత్రి కార్యాలయంలో కలిశారు. చంద్రబాబు నాయుడుని కలిసి అనంతరం సోమవారం ఆయన తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకునే తంతు పూర్తవుతుందని సమాచారం. అందుకు తగిన ఏర్పాట్లు పూర్తయ్యాయంటున్నారు. ఈ తతంగాలన్నీ తెలిసి జిల్లా తెలుగుదేశం శ్రేణులు తీవ్ర నిరాశకు లోనవుతున్నాయి. అంత మంది కార్పొరేటర్లను చేర్చుకుంటే ఆయా డివిజన్లలోని తమ పరిస్థితి ఏంటని టీడీపీ నేతలు వాపోతున్నారు.వైసిపికి కంచుకోటగా ఉన్న నెల్లూరు జిల్లాలో కూటమి అధికారంలోకి రావడంతో పరిస్థితి తారు మారవుతోంది. తమ హయాంలో చేసిన అక్రమాల నుంచి తప్పించుకోవడానికి.. వేధింపుల నుంచి బయటపడటానికి పార్టీ మార్పు శరణ్యమని వైసీపీ నేతలు భావిస్తున్నారు. అదే సమయంలో 40 శాతం ఓటు బ్యాంకు దక్కించుకున్న వైసీపీని పూర్తిగా బలహీనపర్చడానికి టీడీపీ నేతలు పావులు కదుపుతున్నారన్న వాదన కూడా బలంగా వినిపిస్తోంది.దాదాపు ఐదేళ్లపాటు నాటి అధికార వైసిపి నుంచి ఎన్నో అవమానాలు భరించి అక్రమ కేసులు పెట్టించుకుని.. అనేక ఒడిదొడుకులు ఎదుర్కొని అతి కష్టం మీద పార్టీ జెండాను భుజాన మోసారు సింహపురి తమ్ముళ్లు.. ఎలాగైనా సరే టిడిపి అధికారంలోకి రావాలని తెలుగు తమ్ముళ్లు రాత్రింబవళ్లు కష్టపడ్డారు. ఎన్నికల ముందు సర్వం ధారపోసి ఎలాగైనా సరే తెలుగుదేశం పార్టీ జెండా ఎగరాలని కృషిచేశారు. కూటమి అధికారంలోకి వచ్చి నెలలు గడిచిపోతున్నా నేటికీ తమ్ముళ్లలో అధికారంలోకి వచ్చిన ఆనందం కనిపించడం లేదు. మరీ ముఖ్యంగా నెల్లూరు సిటీ నియోజకవర్గం లో దారుణమైన పరిస్థితి కనిపిస్తుంది. పార్టీ కోసం శ్రమించిన ఎందరో తమ్ముళ్లు నేడు తీవ్ర అసంతృప్తిలో రగిలిపోతున్నారు. అధికారంలోకి వచ్చిన తమను పట్టించుకునే నాయకుడే కరువయ్యాడని ఆరోపిస్తున్నారుఓవైపు నగర ఎమ్మెల్యే, మంత్రి నారాయణ కార్యకర్తల కోసం తాను అనేక పనులు చేస్తున్నానని.. అడిగిన వెంటనే ఆర్థిక సహాయం, అనేక పనులను చేసి పెడుతున్నానని చెబుతున్నా.. కొందరు నేతలు మాత్రం అసలు అధికారంలోకి వచ్చామా లేదా అనే సందేహంలోనే గడుపుతున్నారు. నగరంలో ఎలాంటి పనులు కావాలన్నా బూత్ స్థాయిలో గత ఎన్నికల్లో వచ్చిన మెజార్టీని బట్టి మంత్రి ఆంతరంగికులు పనులు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందరు శ్రమిస్తేనే నారాయణకు 70 వేలకు పైగా మెజార్టీ లభించిందని, కానీ మెజారిటీ తగ్గిన చోట అక్కడి నేతలకు ఎలాంటి పనులు జరగడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.మరోవైపు చేరికలపై కూడా టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు వైసిపిలో అధికారం అనుభవించిన పలువురు నేతలు అతి త్వరలోనే తెలుగుదేశం పోటీకి వస్తున్నారన్న సమాచారంతో వారంతా కలవరం చెందుతున్నారు. అలాంటి వారంతా పార్టీలోకి వస్తే ఇంతకాలం అవమానాలు, అక్రమ కేసులను ఎదుర్కొన్న తమ పరిస్థితి ఏమిటని తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధిష్టానం పూర్తిస్థాయిలో పున: పరిశీలించి చేరికల విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని అభ్యర్థిస్తున్నారు.

## అనుమాస్పదంగా వ్యక్తి మృతి


**కడప, పెన్‌పవర్ సెప్టెంబర్ 16**

పోరుమామిళ్ల మండలం ఈదుల పల్లె గ్రామానికి చెందిన జాన్ (40)మైదుకూరు రోడ్డు హెచ్ పి పెట్రోల్ బంక్ ఆవరణంలో ఉరి వేసుకుని మృతి చెందాడు. హెచ్ పి పెట్రోల్ బంకులో కూలీగా జీవనం సాగిస్తూ రాత్రి సమయంలో అనుమాస్పదంగా మృతిచెందినాడని బంధువుల ఆరోపణ. పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి దర్యాప్తు చేపట్టారు.

## గంజాయి మత్తులో యువకుడి హల్చల్

**అత్మకూరు, పెన్‌పవర్ సెప్టెంబర్ 16**

నెల్లూరు జిల్లా ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ సమీపంలో గంజాయి మత్తులో దీక్షిత్ అనే యువకుడు కత్తితో హల్చల్ చేశాడు. పలువురుపై కత్తితో దాడికి పాల్పడ్డాడు. దీంతో ముగ్గురు గాయాల పాలు కాగా స్థానికులు వారిని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు గంజాయి మత్తులో కత్తితో హల్చల్ చేసిన దీక్షిత్ అనే యువకుడిని అదుపులోకి తీసుకున్నారు.



# బాజీ ఆధ్వర్యంలో అన్నదానం



**పొన్నూరు: పెన్ పవర్ సెప్టెంబర్ 16**

మిలాద్ ఉన్ నబి సందర్భంగా పట్టణంలోని అన్న క్యాంటీన్లో పేదలకు రవి ఫీ స్వీట్స్ యజమాని సయ్యద్ బాజీ ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ డఫ్ పేట యూత్ పాల్గొన్నారు.

# లంక గ్రామాల్లో ఈరే మినిస్ట్రీస్ సేవల అమూల్యం



**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 16**

ఇటీవల కురిసిన వర్షాలు,వరదల కారణంగా నష్టపోయిన ప్రజలను కొల్లూరు,భట్టిప్రోలు మండలాలలోని పెదలంక గ్రామంలో 250 కుటుంబాలకు. దుస్తులు,నిత్యవసర సరుకులు ఈరే మినిస్ట్రీస్ సంస్థ డైరెక్టర్ కె.సుధీర్ కుమార్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ కొల్లూరు మండల పరిధిలోని తిప్పలకట్ట గ్రామంలో 450 కుటుంబాలకు దుస్తులు,నిత్యవసర సరుకులను అందజేశామన్నారు. అదేవిధంగా భట్టిప్రోలు మండలంలోని పెదలంక గ్రామంలో 250 కుటుంబాలకు దుస్తులు, నిత్యవసరకులు అందజేశామన్నారు. లంక గ్రామాల్లో ఇప్పటివరకు అనేక సేవా కార్యక్రమాలు. ఇంకా కొన్ని గ్రామాల్లో వరద బాధితులు సహాయం చేయాలనుకున్నామన్నారు. పేద ప్రజల సేవ చేయటంలో ఈరే మినిస్ట్రీస్ ముందంజలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు పి.ప్రకాష్, సంజీవరావు,ఈరే మినిస్ట్రీస్ బృందం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా మొక్క నాటిన యువకులు



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర 16**

గిద్దలూరు పట్టణంలోని తహసీల్దార్ ఆఫీస్ ఆవరణము లో మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లీం సోదరులు మొక్కలు నాటారు ముస్లిం సోదరులకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటం అందించి సత్కరించటం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హభిబ్ ఖాన్, తదితరులు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు ఆయన ద్వారా వచ్చిన పవిత్రమైన గ్రంథం ఖురాన్ సకల మానవాళి కి మార్గదర్శి అని ఆయన ఆ ఖురాన్ లో వున్న ప్రతి వాక్యాన్ని ఆచరించి చూపారు అని అందరూ శాంతియుతంగా ఉంటూ, ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చాలి అని ప్రతి ఒక్కరూ ఖురాన్ ధర్మమని పాటిస్తూ ప్రవక్త చూపిన మార్గం లో నడవాలని తెలపారు ఈకార్యక్రమంలో పఠాన్ ఖాన్ ,మాదార్ , నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు వారికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్ర పటాల ను బహుకరించి బి ఎస్ నారాయణ రెడ్డి సత్కరించారు.

# లంక ప్రాంత ఉపాధ్యాయులకు చేయూత

## –అపుస్మా సంఘం వితరణ





**భట్టిప్రోలు పెన్ పవర్ సెప్టెంబర్ 16**

ఉపాధ్యాయులు వ్యక్తులు కాదు,భావి భారత పౌరులను తయారు చేసే శక్తులని అపుస్మా ప్రైవేటు పాఠశాలల బాపట్ల జిల్లా అధ్యక్షులు యం.వి.రావు, కార్యదర్శి ఎస్ రవిశంకర్,కోశాధికారి వేల్పూరు నాగేశ్వరరావు అన్నారు.ఇటీవల కృష్ణానదికి సంభవించిన వరదల కారణంగా లంక, తదితర గ్రామాలలోని ప్రైవేటు పాఠశాలల్లో విద్యా బోధనలు చేస్తున్న ఉపాధ్యాయులకు అపుస్మా ఆధ్వర్యంలో సోమవారం దుస్తులు,నిత్యవసర సరుకులు అందించారు. భట్టిప్రోలు మండలం పెదలంక గ్రామంలోనున్న స్వాతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న 40 మందికి కరస్పాండెంట్ల సంఘం కిట్లు



పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల సంభవించిన వరదల్లో ముంపుకు గురైన భట్టిప్రోలు,రేపల్లె, కొల్లూరు,వేమూరు, మండలాలలోని ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్ల ఉపయోగార్థం జిల్లా కరస్పాండెంట్ల సంఘం రూ 1 లక్ష 8 వేలు విరాళంగా సేకరించి దుప్పటి,చీర,ధోవతి, కండువా,లుంగీ మరియు నిత్యవసర సరుకుల కిట్టును అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులుయు రామకృష్ణ,వేమూరు నియోజకవర్గ ప్రెసిడెంట్ ఉప్పు శ్రీనివాసరావు, కార్యదర్శి అక్కిరెడ్డి, రేపల్లె నియోజకవర్గం ప్రెసిడెంట్ ఎం యోన్ బాబు,నియోజకవర్గ గౌరవాధ్యక్షులు చింపిరి పార్థసారథి, సీనియర్ సభ్యులు ఎంవి ప్రసాద్, విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ ఎం.పి వెంకట్రావు,స్వాతి స్కూల్ కరస్పాండెంట్ జి రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఐ.ఎ.ఎస్. చదివి కలెక్టర్ నవుతా సార్..

## జాతీయ స్థాయి పోటీలలో విజేత భవ్యశ్రీ ని అభినందిం చిన కలెక్టర్





**చీరాల/బాపట్ల, సెప్టెంబర్ 16, పెన్ పవర్**

ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని పుర స్కరించుకొని, కేంద్ర పర్యావర ణ,వాతావరణ మార్పుల మం త్రిత్వ శాఖ న్యూఢిల్లీ వారు, ని ర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్ కాంపిటీషన్లో, జాతీయస్థాయి లో ప్రథమ స్థానంలో నిలిచి, బాపట్ల జిల్లాకు జాతీయ స్థా యిలో పేరు తెచ్చి పెట్టిన, కొండమంజులూరు హైస్కూల్ విద్యార్థిని పంచుమర్తి భవ్య శ్రీ ని, బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెం కట మురళి, సోమవారం ఉద యం కలెక్టర్ బంగ్లాలో జరిగిన కార్యక్రమంలో అభినందించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ భవ్యశ్రీ ని, కుశల ప్రశ్నలు వేసి, ఆసక్తికరమైన సమాధానాలు రాబట్టారు. జిల్లా పేరును జాతీ యస్థాయిలో నిలబెట్టినందుకు, ప్రత్యేకంగా అభినందిస్తూ, పెద్దయ్యాక ఏమవు తావని అడిగారు. ఐఏఎస్ చదివి, కలెక్టర్ కావాలని అనుకుంటు న్నట్లు, భవ్యశ్రీ చెప్పగా అభి నందిస్తూ, దానికి తగిన సబ్జెక్టు లను, ఎలా ఎంచుకోవాలో మా ర్గదర్శనం చేశారు. విద్యార్థిని తల్లిదండ్రులను పలకరించి, వి ద్యార్థిని విద్యాభ్యా సంగురించి, వారి కుటుంబ నేపథ్యం గురిం చి అడిగి తెలుసుకున్నారు. భవ్య శ్రీ మొదటి నుండి, చిత్ర లేఖనంలో ఆసక్తి కనబరచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, భవి ష్యత్తులో మరిన్ని పురస్కారా లు తెచ్చుకునేలా, కృషి చేయా లన్నారు. చిత్రలేఖనంలో భవ్య శ్రీ కి, చక్కటి మార్గ నిర్దేశనం చే సిన, పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ఐ. అనిత, చిత్రలే ఖన ఉపాధ్యాయులు టి. వెం కటేశ్వరరావు లను, ప్రత్యేకం గా అభినందించారు. పదివేల రూపాయల నగదు పారితోషి కాన్ని, చెక్కు రూపంలో భవ్యశ్రీ కి అందజేశారు. జ్ఞాపిక తో పా టు, ప్రోత్సాహక బహుమతుల ను అందజేశారు. కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి కె. నారాయణ రావు, జిల్లా పరీ క్షల బోర్డు కార్యదర్శి డి. ప్రసాద రావు, జిల్లా సైన్స్ అధికారి మ హమ్మద్ సాదిక్, సైన్స్ కో–ఆర్డి నేటర్ పవని భాను చంద్ర మూ ర్తి, సికిందర్ మీర్జాన్, రామ కో టి రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనంలో అపశ్రుతి

## బాణాసంచా పేలి పలువురికి గాయాలు



**మనుబోలు, పెన్‌పవర్ సెప్టెంబర్ 16:**

నెల్లూరు జిల్లా మనుబోలు గ్రామం బీసీ కాలని లో వినాయక నిమజ్జనం సందర్భంగా అపశృతి చోటుచేసుకుంది బాణాసంచా పేలి సుమారు 20 మందికి పైగా గ్రామస్తులు తీవ్ర గాయాలు పాలయ్యారు, గాయాలైన వారిలో నలుగురికి పైగా పిల్లలు వున్నారు. మనుబోలు గ్రామం బిసి కాలనీ లో వినాయక నిమజ్జనం ఉత్సవాల్లో భాగంగా గ్రామస్తులు భారీ ఎత్తున బాణాసంచా పేల్చుతూ ఉత్సవాలు జరుపుకుంటున్నారు,బాణాసంచా పేల్చే క్రమంలో పొరపాటున బాణాసంచా నిల్వ ఉంచిన ప్రాంతంలో నిప్పురవ్వ పడడంతో ఒక్కసారిగా భారీ స్థాయిలో పేలుడు సంభవించింది ఈ పేలుడు దాటికి చుట్టుపక్కల ఉన్న 20 మందికి పైగా గ్రామస్తులు తీవ్ర గాయాలు పాలయ్యారు, వీరిలో ముఖ్యంగా పిల్లలు నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి, వీరిలో ఒకరికి కన్ను దెబ్బ తినడం ,మరొకరి చేతికి తీవ్ర గాయాలు అవ్వడం మరి కొందరికి శరీరంపై తీవ్ర గాయాలు అవడంతో క్షతగాత్రులను హుటాహుటిన గూడూరు ప్రభుత్వాసుపత్రికి కొందరిని, నెల్లూరు జిల్లా ఆసుపత్రికి మరికొందరిని,నెల్లూరు లో ప్రైవేట్ ఆస్పత్రికి కొందరిని తరలించారు వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం.

# అక్రమ లే అవుట్ లలో120 ఎకరాలు ప్రభుత్వ భూమిని గుర్తించాం

## మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్

**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 16**

కావలి మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటుచేసిన లే అవుట్ లలో 120 ఎకరాలు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్లు గుర్తించామని కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కావలి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ కావలి మున్సిపాలిటీ పరిధిలో నాలుగు నూడ అనుమతి పొందిన లే అవుట్ లు ఉన్నాయని అవి కాకుండా అనధికారికంగా అక్రమ లే అవుట్ లో ఉన్నాయని వీటిపై ప్రభుత్వపరంగా విచారణ చేపడతామన్నారు. ఈ లే ఆవుట్ లు పరిధిలో కాలువలు, గుంటలు, ఇతర ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైనట్లు మున్సిపాలిటీ, రెవెన్యూ శాఖ, ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో గుర్తించమని తెలిపారు. అందులో భాగంగా 70 ఎకరాలు కాలువలు, గుంటలు ఉన్న భూమి వెలికి తీసే పనులు రెవెన్యూ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే ఇంకా కొనసాగుతుందని తెలిపారు. దీనికి సంబంధించి మొన్న సమాచార హక్కు చట్టం





ద్వారా కొందరు సమాచారం అడగక తమ కార్యాలయ సిబ్బంది తప్పుడు సమాచారం ఇచ్చారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మార్వో పి శ్రావణ్ కుమార్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ బాబురావు,పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# వరద బాధితులకుఅండగా ఏపీ వీ.ఆర్.ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్..!

**నిత్యావసర సరుకులు,దుస్తులుపంపిణీ ..!**



**విశాఖ సిటి పెన్ పవర్ అక్టోబర్ 16**

రాష్ట్ర రాజధాని నగరం తీవ్ర వరదలతో అతలాకుతలం అయినటువంటి సందర్భంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యొక్క పిలుపులో భాగంగా వరద బాధితులకు ఎపి వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసి యేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య చేతుల మీదుగా నిత్యావసర సరుకులు. దుస్తులు. వరద బాధితులకు పంపిణీ చేశారు..! ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ రెవిన్యూ శాఖలో పనిచేస్తున్న వీఆర్ఏలు ప్రభుత్వం ఇచ్చిన పిలుపును అందుకొని ప్రజాసేవకు సంకల్పించడం అందు లోనూ వరద బాదిత వీఆర్ఏలకు సరుకులు చేసి ఆదుకోవడం గొప్ప పరిణామమని కొనియాడారు. 2 రోజులు పాటు విజయవాడ నగరంలోని బుడమేరు. జక్కంపూడి. చెత్త పేట యార్డు. అజిత్ సింగ్ నగర్ కాలనీ. వాటర్ ట్యాంక్ కాలనీలు నందు అసోసియేషన్ రాష్ట్ర నాయకత్వం తిరిగి బాధితులను గుర్తించి వరద బాధితులకు 12 రకాలు నిత్యావసర సరుకులు కలిగిన కిట్టు. మహిళలకు దుస్తులు. వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య. రాష్ట్ర కార్యదర్శి కోదూరు పుల్ల య్య. రాష్ట్ర ఉపాధ్య క్షులు బొట్ల నాగసుబ్బ య్య యాదవ్. షేక్ . బాషా. బాణాల శ్రీనివాసు లు. గుర్రాల హరికృష్ణ రాయల్. లక్ష్మీ నరసయ్య. రమాదేవి. సుబ్బ మ్మ.తదితరులు పాల్గొన్నారు.

# 87వ వార్డ్‌లో గణనాథుడికి అన్న సమారాధన కార్యక్రమం

**ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్**





**గాజువాక :పెన్ పవర్,సెప్టెంబర్ 16**

గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధిలో వినాయకచవితి నవరాత్రి వేడుకలలో భాగంగా గణేష్ నగర్,రద్దాలమ్మా కాలనీ మరియు తెలుకుల వీధి లో ఏర్పాటుచేసిన అన్నసమారాధన కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం (జగన్) పాల్గొన్నారు.ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం కమిటీ వారి ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదం పెంచారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజు,వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, సీనియర్ నాయకులు పావడ రమణమూర్తి, ఆనంద కుమార్,జాన్ రమేష్, కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 74వ వార్డులో అన్న సమారాధన నిర్వహించిన రాజేష్ ఫ్రెండ్స్ యూత్



**గాజువాక, పెన్ పవర్, సెప్టెంబర్ 16**

74వ వార్డు దయాల్ నగర్ భారత్ గ్యాస్ గూడంరోడ్డు నందు వినాయక పండుగ సందర్భంగా సుమారు 3000 మందికి అన్నసంతర్పణ జరిగినది దీనికి ముఖ్య అతిథిగా తిప్పల వంశి రెడ్డి 74 వ వార్డు కార్పొరేటర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పాల్గొని ముందుగా గణపతిని దర్శించుకుని అనంతరం అన్నసంతర్పణ ప్రారంభించి వంశి రెడ్డి మాట్లాడుతూ ఆ గణపతి దేవుడు ప్రజలందరి పైన ఉండి పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో ఉండాలని అలాగే భారత్ గ్యాస్ గూడంరోడ్డు ప్రజలందరి పైన ఎల్లవేళలా ఉండాలని ఆ గణపతి దేవుని పూజించుకుంటున్నాను అలాగే ఈ సంవత్సరం ప్రతిచోట్ల యూత్ ముందుండి అన్నసంతర్పణ అయితేనేమి కుంకుమ పూజలు దీపారాధనలు చేయడం మహిళ లని ఉత్సాహపరచడం నాకు ఎంతో సంతోషంగా ఉంది అలాగే ప్రతి సంవత్సరం రాజేశ్వరి ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు జరిపించాలని నా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో వెంకటేష్. కుమార్. ప్రసాద్. చంద్రమౌళి. నాయుడు. సతీష్ కుమార్. జ్యోతి కుమార్. కనక రాజు. రాజారెడ్డి. ప్రభాకర్. రామకృష్ణ. రేపేడుగోవిందా. పాల్గొన్నారు.

# మన్యం ధీరుడు చిత్రం విజయవంతం కావాలి

## ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్ -అక్టోబర్ 20న ప్రపంచ వ్యాప్తంగా విడుదల

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 16 :**

అక్టోబర్ 20వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతున్న 'మన్యం ధీరుడు' చిత్రం విజయవంతం కావాలని విశాఖ దక్షిణ నియో జకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు. అల్లూరి సీతారామరాజు జీవిత కథతో ఆర.వి.వి.సత్యనారాయణ తెరకెక్కించి న మన్యం ధీరుడు చిత్రం విడుదల నేపథ్యంలో నగరంలోని అల్లూరి సీతారామరాజు ఆడిటోరి యంలో సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ ముఖ్యంగా పిల్లలు, యువత ఈ చిత్రాన్ని చూడాలని పిలుపునిచ్చారు. ఈ రోజుల్లో సినిమా తీయాలంటే ఒక సాహసమని.. అటువంటిది ఆర్ వి వి సత్యనారాయణ హీరోగా, దర్శకుడుగా, గాయకుడిగా ఈ చిత్రంలో విభిన్న పాత్రలు పోషించారన్నారు. ఆయన ఆహార్యం కూడా అల్లూరి సీతారామ రాజు పాత్రకు సరిగ్గా సరిపోయిందన్నారు. మన్యం ధీరుడు ట్రైలర్ అద్భుతంగా ఉందని.. సినిమా కూడా అద్భుత విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ కు అభినందనలు తెలియజేశారు. స్ఫూర్తి ప్రదాత అల్లూరి సీతారామరాజు,తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి రామ్.అల్లూరి సీతారామరాజు యువతరానికి స్ఫూర్తి ప్రదాత అని తెలుగు శక్తి అధ్యక్షుడు బివి రామ్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ ప్రభుత్వంపై పోరాడిన స్వతంత్ర సమరయోధుడుగా చాలామందికి తెలుసు అన్నారు. కానీ అల్లూరి మంచి వైద్యుడు అని, ఉపాధ్యాయుడు అని రామ్ వెల్లడించారు. ఈ అన్ని



విషయాలు కూడా 'మన్యం ధీరుడు ' చిత్రంలో ఆర్ వి వి సత్యనా రాయణ చూపించారన్నారు. గతంలో సూపర్ స్టార్ కృష్ణ నటించిన అల్లూరి సీతారామరాజు చిత్రం లాగే మన్యం ధీరుడు కూడా సూపర్ హిట్ అవుతుందని ఆకాంక్షించారు. చిత్ర దర్శకుడు, హీరో ఆర్ వి వి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని.. స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో, అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో మన్యం వీరుడు చిత్రం తీశామన్నారు. రంగశాయి నాటక గ్రంధాలయం బాదం గీర్ సాయి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు పాత్ర మీకు బాగుం టుందని చెప్పి ఇచ్చిన ఏకపాత్రాభినయంలో మెప్పించిన ఆర్ వివి సత్యనారాయణ సినిమా తీయడం అభినందనీయం అన్నారు. అందరూ సినిమా చూసి ఆదరించి సినిమా ప్రయత్నానికి ప్రోత్సాహం ఇద్దాం అని పిలుపునిచ్చారు. కాంద్రేగుల ఆదినారాయణ డిస్ట్రిబ్యూటర్ గా ఈ సినిమాని 50 ప్రదర్శనలు జరిగేలా విజయం ఇవ్వాలన్నారు.డిస్ట్రిబ్యూటర్ కాంద్రేగుల



ఆదినారాయణ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సినిమా తీయడం కష్టం అన్నారు. ఈ తరానికి అల్లూరి కథను అద్భుతంగా తీసి ఆర్ వి వి అందించారన్నారు. ఈ చిన్న సినిమాను అదరించి అందరూ విజయవంతం చేయాలన్నారు.బిల్డర్ సునీల్ మాట్లాడుతూ ఆర్ వి వి తీసిన ఈ సినిమా వ్యాపారంగా కాకుండా అల్లూరి కథతో ప్రజా చైతన్యం తెచ్చేలా ఉందని అన్నారు. అల్లూరి కథతో పాటు స్ఫూర్తి దాయక అంశాలు సినిమాలో చాలా ఉన్నాయన్నారు. గిన్నిస్ బుక్ రికార్డు హోల్డర్ కోరుకొండ రంగారావు వ్యాఖ్యాతగా వ్యవహరించిన సమావేశంలో మీడియాకు కూడా ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లుగా నిర్మాత, అల్లూరి సీతారామరాజు పాత్రధారి, గాయకుడు, స్టంట్స్, ఆహార్య రూపకల్పన, లోకేషన్స్, దృశ్యీకరణ లోనూ ముఖ్య భూమిక వహించిన ఆర్ వి వి సత్యనారాయణ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలుగు శక్తి యువత అభివృద్ధి సలహాదారు వి.వంశీ బాబు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మ కుమారీస్ సంస్థ సేవలు అమోఘం

**సెప్టెంబర్ 26 నుంచి రాజస్థాన్ లో బ్రహ్మ కుమారీస్**

**జాతీయ మీడియా సదస్సువిజయ వంతం కావాలి -మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ**




**విశాఖ సిటీ, పెన్ పవర్, అక్టోబర్ 16 :**

బ్రహ్మకుమారి సంస్థ అందిస్తున్న ఆధ్యాత్మిక సేవలు అమోఘం అని విశాఖ మాజీ డిప్యూటి మేయర్, టీ.డీ.పీ సీనియర్ నాయకుడు దాడి సత్య నారాయణ ప్రశంసించారు. విశాఖ బాల య్య శాస్త్రి లే అవుట్ వద్ద గల సింధూర అతిథి గృహంలో బ్రహ్మ కుమారీస్ విశాఖపట్నం మీడి యా వింగ్ సర్వీస్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయ న మాట్లాడారు. సెప్టెంబర్ 26 నుంచి రాజస్థాన్ మౌంట్ అబూ లో జరిగే జాతీయ మీడియా సదస్సు ను విశాఖ జర్నలిస్టులు జయప్రదం చేయాలి అని కోరారు. పలు అంశాలు మీద అక్కడ శేషణ్లు జరుగుతాయి అన్నారు. విశాఖ పట్నం జర్నలిస్టులు ఈ సదస్సు విజయ వంతం చేయాలి అని కోరారు. తాను కూడా బ్రహ్మ కుమారీస్ సంస్థ బోధనలు అనుసరిస్తున్నాను అన్నారు. జర్నలిస్టుల యాత్ర విజయ వంతం అవ్వాలి అని ఆశాభావం వ్యక్తంచేశారు. బ్రహ్మ కుమారీస్ కేంద్రాలు ఆధ్యాత్మిక సౌరభాలు వెదజల్లు తున్నాయి అని ప్రశంసించారు.అనం తరం నిర్వాహకులు ఆయనను,జాతీయ వినియోగదారుల మండలి చైర్మన్ సాయి రమే ష్,నంది అవార్డు గ్రహీత శివ జ్యోతి,ఇతర అతిథులను శాలువ జ్ఞాపిక లతో ఘనంగా సత్కరించారు. అలాగే,జర్నలిస్టుల దినోత్సవం వేడుకలు జరిగాయి.రాజస్థాన్ లో గల మౌంట్ అబూలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ ముఖ్య కేంద్రంలో జాతీయ మీడియా సదస్సు జరుగు తుందని బ్రహ్మ కుమారీస్ సంస్థ ప్రతినిధి రామే శ్వరి తెలిపారు. ఆమె సోమవారం జరిగిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించా రు. ఈ ఏడాది సెప్టెంబర్ నెల 26 నుండి 30 వరకు జరగబోయే జాతీయ మీడియా సదస్సుకు విశాఖ జర్నలిస్టులు 32 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు ఆమె గుర్తు చేశారు. సదస్సులో దేశం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొంటారన్నారు. ఆరోగ్యం, ఆధ్యాత్మికత, మెడిటేషన్ వంటి అంశాలు మీద అవగాహన కల్పిస్తారని తెలిపారు. విశాఖలో గల ప్రింట్, ఎలక్ట్రానిక్, వెబ్ చానల్స్ మీడియా ప్రతినిధులను తీసుకు వెళ్తున్నా మన్నారు. మానసిక, శారీరక దృఢత్వం కోసం సదస్సులో పలు సూచనలు, సలహాలు ఇస్తారన్నారు. ఈ సదస్సులో రాజ యోగ ధ్యానం, తదితర క్లాసులు జరుగుతా యన్నారు. సెప్టెంబర్ 27 న ఆరోగ్యకర సంతోష కర సమాజం ఆధ్యాత్మిక సాధికారత – మీడియా పాత్ర అంశం మీద జాతీయ సదస్సు జరుగు తుందని పేర్కొన్నారు.సెప్టెంబర్ 28 న పాజిటివ్, నెగెటివ్ డ్యిమెన్షన్ ఆఫ్ సోషల్ మీడియా అం శం మీద ప్లీనరీ సెషన్ వుంటుందన్నారు.న్యాయ మూర్తులు, మీడియా ప్రతినిధులకు పలు అంశా లు మీద సేషన్లు , వర్క్ షాపులు వుంటాయని తెలిపారు ఆధ్యాత్మిక ఉన్నతితో పాటు, క్రమ . శిక్షణ తోనే మానసిక ప్రశాంతత లభిస్తుంద న్నారు. సెప్టెంబర్ 24 న విజయ నగరం మీడి యా ప్రతినిధుల బృందం రైలులో రాజస్థాన్ బయలు దేరుతారని తెలిపారు. జర్నలిస్టులకు సెప్టెంబర్ 29 న అక్కడ పలు ప్రాంతాలకు సైట్ సీయింగ్ కూడా వుంటుందన్నారు.ప్రపంచ వింతల్లో ఒకటయిన బిల్వాడి దేవాలయం సందర్శనం వుంటుంది అన్నారు. సదస్సులో పాల్గొనే జర్నలిస్టులకు సర్టిఫికెట్లు అందజేస్తాం అన్నారు. బ్రహ్మ చేత తపస్సు చేయించిన రాజస్థాన్ మౌంట్ అబూ పరమ శివుని ఆధ్యా త్మిక కేంద్రంగా విరాజిల్లుతుందన్నారు. ఆధ్యాత్మిక భావాలు వుండే వారు అందరూ శివుడిని ఆరాధించాలి అని కోరారు. ప్రపంచ వ్యాప్తంగా ఆధ్యాత్మిక శక్తి కేంద్రం బ్రహ్మకుమారీ సంస్థ పేరు గాంచిందన్నారు. బ్రహ్మ కుమారీస్ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా 142 దేశాల్లో ఆధ్యా త్మిక ప్రచారం చేస్తున్నారన్నారు. అక్టోబర్ నెలలో ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు , విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, టీడీపీ నేత దాడి సత్యనారాయణ వంటి ప్రముఖులు పాల్గొంటారు అని తెలిపారు. జాతీయ సదస్సులో పలు రిలాక్స్ విధానాలు బోధిస్తారు అన్నారు. జాతీయ వినియోగదారుల మండలి చైర్మన్ సాయి రమేష్, మాట్లాడుతూ, మౌంట్ అబూ పరమ పవిత్ర పుణ్య క్షేత్రం అన్నారు. మీడియా సమావేశంలో బ్రహ్మ కుమారీస్ సంస్థ సభ్యులు సిద్దు, మురళీకృష్ణ, సునీత, నారాయణ, భవాని, సత్యవతి, లావణ్య, పావని, రత్న కుమారి తదితరులు పాల్గొన్నారు. ఈశ్వరియ సేవలో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ సంప్రదించుటకు ఫోన్ నెంబర్ 85558- 57990కు సంప్రదించాలని బ్రహ్మకుమారి రామేశ్వరి కోరారు.

# పేదవాడికి పట్టడం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా**






**గాజువాక :పెన్ పవర్,సెప్టెంబర్ 16**

స్వర్గీయ నందమూరి తారక రామారావు ఇచ్చిన స్ఫూర్తితో పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టడమే ఎన్ డి ఏ కూటమి లక్ష్యం అని అందులో భాగంగా రాష్ట్రంలో 200 పైగా అన్న క్యాంటీన్లో ద్వారా ఐదు రూపాయలకే పట్టెడు అన్నం పెట్టే ప్రక్రియకు శ్రీకారం చుట్టామని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. రెండు రోజుల్లో ప్రారంభ కానున్న కొత్త గాజువాక వంటిల్లు జంక్షన్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ ప్రాంగణాన్ని పరిశీలించి జీవీఎంసీ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. పరిశు భ్రమైన వాతావరణంలో రుచికరమైన భోజనాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజువాక జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు ఎంఈ అప్పారావు గాజువాక నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ జివిఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు. 67 వార్డ్ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు 87వ కార్పొరేటర్ బోండా జగన్ 65 వార్డు కార్పొరేటర్ కేబుల్ మూర్తి. 71 వార్డ్ కార్పొరేటర్ రాజాన రామారావు. వార్డ్ టిడిపి నాయకులు సింగుర్ అనంతు. వార్డ్ అధ్యక్షుడు గొలగాని వెంకటరమణ. ప్రధాన కార్యదర్శి బలగా బాలు నాయుడు. వార్డు నాయకులు నమ్మి సింహాద్రి. 74 ఇంచార్జ్ కొండబాబు. జిల్లా పార్టీ కార్యదర్శి గోమాడ వాసు. కల్లపల్లి శ్రీనివాస్ వర్మ. గంతుకూర అప్పారావు. రాష్ట్ర పార్టీ నాయకులు చెరుకూరు నాగేశ్వరరావు. వార్డు మహిళా నాయకులు ఉరుకుటి ముత్యాలమ్మ. లక్కోజి దేవి. కాకి స్వరూప, వియ్యపు నరేష్. కే కృష్ణ. సన్నపుడి రాంబాయి. ఎల్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ పెద్ద కోల్పోయిన వారికి ఆర్థిక సాయం

**ఆనందపురం,పెన్ పవర్, సెప్టెంబర్ 16**

మండలం లోని శిర్లపాలెం గ్రామం లో అనారోగ్యం తో చనిపోయిన రెల్లి అప్పారావు(తర్లువాడ ఎస్. సి.కొలని నివాసి)గత కొన్నాళ్లుగా స్వీపర్ గా పనిచేస్తూ విధులు నిర్వహించ్చేవారు ఇతను పేద కుటుంభీకుడు కావడంవల్ల, ఆ కుటుంబానికి అండగా గ్రామస్తులు, పెద్దలు, సర్పంచ్ సిర్ల అప్పలనాయుడు,సెక్రటరీ మంగపతి ,శిర్ల రామునాయుడు, బూర్లె రమణ,కోరాడ గౌరీ,గుసిడి అప్పలరాజు, శ్రీను,సిర్ల అప్పల నరిసి,బుర్లు పైడినాయుడు,చంధక లక్ష్మణ్ , శిర్లా అప్పల స్వామి కలిపి సుమారు 70 వేల రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం ఇవ్వటం జరిగింది చనిపోయినరోజు సర్పంచ్ బి. ఆర్. బి.నాయుడు,మాజీ సర్పంచ్ మజ్జి వెంకట్రావు, తత్రాజు అప్పారావు, తదితరులు రైస్ పాకెట్స్ ఇవ్వటం జరిగింది.



# వై సీ.పీ.పై ఎమ్మెల్యే గంటా ఫైర్

**స్టీల్ ప్లాంట్ పరిరక్షణే మా విధానం, మా నినాదం**

**నా రాజీనామాపై మీవి చవకబారు విమర్శలు**



**భీమిలి, పెన్ పవర్ , సెప్టెంబర్ 16 :**

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాకుండా చూడడమే టిడిపి విధానమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. వాజ్ పాయ్ ప్రధానిగా ఉన్నప్పుడు పెట్టుబడుల ఉపసంహరణ ప్రతిపాదన ఆగినా, ప్రైవేటీకరణ జరగబోదని స్టీల్ మంత్రి కుమారస్వామి విశా%లీ% ఖలో ప్రకటించినా అది టిడిపి వల్లే సాధ్యప డిందనేది తెలుసుకోవాలని హితవు పలికారు. సోమవారం సింహాచలం పవిత్రోత్సవాల్లో పాల్గొన్న ఆయన తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ఒక పరిశ్రమ కాదని, తెలుగు ప్రజల ఆత్మ గౌరవం, గుండె చప్పుడని పేర్కొన్నారు. స్టీల్ ప్లాంట్ కోసం ఎమ్మెల్యేగా తాను చేసిన రాజీనామాపై 3 సంవత్సరాల పాటు తాత్సారం చేసి ఎటూ తేల్చకుండా ఎమ్మెల్సీ ఎన్నికల సమయానికి ఆమోదించి వైసీపీ రాజకీయం చేసిందని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఓటుకు ఉండే ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని రాజీనామా విషయమై కోర్టుకు వెళ్లానే తప్ప, కేవలం రెండు నెలల గడువున్న పదవి కోసం కాదని తెలుసుకో వాలన్నారు. టి.డి.పి పోటీ పెట్టకపోవడం వల్ల ఎమ్మెల్సీగా గెలిచిన నాయకుడు, మంత్రిగా ఉంటూ రాష్ట్రంలో అత్యధిక ఓట్ల తేడాతో ఓడిపోయిన కోడికి గుడ్డుకు తేడా తెలీని మరో వైసీపీ నాయకుడు ఈ అంశంపై చవకబారు విమర్శలు మానుకోవాలని సూచించారు. వైసీపీ దిగజారుడు రాజకీయాలు మానుకోకపోతే ఇప్పుడు వచ్చిన 11 స్థానాల్లో ఒకట్లు పోయి వచ్చే ఎన్నికల్లో గుండు సున్నా మాత్రమే మిగులుతుందని హెచ్చరించారు.

# 90 ఏళ్ల విశాఖ పోర్టు ఘనచరిత్ర గలది

**పోర్ట్ జి జె హాస్పిటల్ ను ప్రైవేటు వారికివ్వరాదు -పోర్టు సొంత నిధులతోనే అభివృద్ధి చేయాలి -సి.ఐ.టి.యు**

**90 ఏళ్ల విశాఖ పోర్టు చరిత్ర ప్రత్యక్షంగా, పరోక్షం గా రాత్రనకా, పగలనకా చెమటోడ్చి పోర్టు ఉద్యోగులు కార్మికులు**

**విశాఖ సిటి పెన్ పవర్ అక్టోబర్ 16. :**

పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ ను సాలిగ్రాంపు రంలో 1984వ సంవత్సరంలో 150 పడకల సామర్థ్యంతో నిర్మించారు. ప్రస్తుతం 80 పడక లతో సమర్ధవంతంగా పోర్టు - డాక్ అధికారుల కు, ఉద్యోగులకు, కార్మికులకు, రిటైర్ అయిన కార్మికులకు, ఫ్యామిలీ పెన్షనర్లకు, పూల్ కళాశీలకు, సిహెచ్ది క్యాజువల్ కార్మికులకు మరియు సిఐఎస్ఎఫ్ ఉద్యోగులు వారి వారి కుటుంబ సభ్యులకు దశాబ్దాల తరబడి 35వేల కుటుంబాలకు సేవలందిస్తు న్నది. అటువంటి మన పోర్టు హాస్పిటల్ ను పిపిపి పద్ధతిలో "మల్టీ డిసిప్లైనరీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్" గా 300 పడకలతో ప్రైవేటు వారికి ఇచ్చేయా లనే నిర్ణయం దుర్మార్గం. ఈ నిర్ణయాన్ని సి.ఐ.టి యు నిర్ద్వందంగా వ్యతిరేకిస్తున్నది. ఇదే గనుక అమలయితే పోర్టు %ఇ% డాక్ కార్మికుల, ఉద్యో గుల కుటుంబాలు(సుమారు 35 వేల మంది) ఆరోగ్య భద్రతను ప్రైవేటు వారి చేతుల్లో పెట్టడమే అవుతుంది. ప్రైవేటు యాజమాన్యం దయాదాక్షిన్యాలపై ఆధార పడాల్సి వస్తుంది. పోర్టుల్లో పిపిపి/బిఓటి విధానాలు విఫలమ య్యాయి అని గతంలో స్వయంగా 'కాగ్ (కంప్ట్రోలర్ %ఇ% ఆడిటర్ జనరల్) మొట్టి కాయలు వేసిన సంగతి విదితమే. విశాఖ పోర్టులో ఇప్పటికే పోర్టుకు గుండెకాయ లాంటి ఓ హెచ్ పి(ఓర్ హాండ్లింగ్ ప్లాంట్)ను, కంటైనర్ టెర్మినల్ ను అలాగే వివిధ విభాగాలు మరియు 8 బెర్తులు ప్రైవేటు వారి చేతుల్లోకి పోయాయి. ఇంకా నేషనల్ అస్సెట్స్ మోనోటైజేషన్ పైప్ లైన్ పథకం కింద మరో 5 బెర్తులు పిపిపి పద్ధతిలో కారుచౌకగా ప్రయివేటు పెట్టుబడిదారులకు కట్టబెట్టేందుకు నిర్ణయించింది కేంద్ర బిజెపి ప్రభుత్వం. పై అనుభవాల దృష్ట్యా ఒకసారి ప్రైవేటు వాడి చేతుల్లోకి వెళితే తిరిగి పోర్టు చేతుల్లోకి వచ్చే అవకాశం లేదు. ఇప్పుడు హాస్పిటల్ కూడా ప్రైవేటుపరమయితే అదే పరిస్థితి. అప్పుడు వైద్యం వేలాదిమంది పోర్టు %ఇ% డాక్, పెన్షనర్ల, పూల్ మరియు కాజువల్ కుటుంబాలకు దూరమవుతుంది. మొదట్లో బ్రహ్మాండంగా ఉంటుందని భ్రమ పెడతారు. అనంతరం ఇది ఒప్పందంలో లేదు, అది ఒప్పందంలో




లేదు, ధరల పెరిగాయి, ఇది వర్తించదు అది వర్తించదు, మీరు డబ్బులు చెల్లిస్తే గాని కుదరదని కరాఖండిగా చెబుతారు. మనపై అదనంగా మోయలేని భారం పడుతుంది. కరోనా మహమ్మారి కాలంలో ప్రయివేట్ ఆసుపత్రులు ఎంతలా దిగజారి ప్రజలను దోచుకున్నాయో మన కళ్ళ ముందు ఇంకా మెదలాడుతూనే ఉంది. ఇదే జరిగితే భవిష్యత్తులో మనం వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితి ఏర్పడుతుంది. 90 ఏళ్ల విశాఖ పోర్టు చరిత్రలో ప్రత్యక్షంగా లేక పరోక్షంగా రాత్రనకా, పగలనకా చెమటోడ్చి పోర్టును ఈ ఉన్నత స్థితికి, అంతర్జాతీయ స్థాయికి తీసుకువచ్చిన ఉద్యోగ, కార్మిక, రిటైర్ అయిన కార్మికుల కుటుంబాలకు వైద్య ఖర్చులు తగ్గించాలన్న నెపంతో ప్రైవేట్ వారికి కట్టబెడతామన్న దుర్మార్గపు ఆలోచన విరమించుకోవాలి. ఉద్యోగులు మరియు కార్మికులు పొందే వైద్యాన్ని లాభనష్టాలు బేరీజు వేయడం దుర్మార్గం. 'మెరుగైన వైద్యం అందించడం యాజమాన్యం బాధ్యత-పొందడం ఉద్యోగ, కార్మికుల హక్కు'. పోర్టుల హాస్పిటల్స్ విషయమై ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు అన్ని ఫెడరేషన్ల అభిప్రాయాలు తీసుకునే ముందుకు వెళ్తామని గతంలో హామీ ఇచ్చిన ఐపీఎ మాట తప్పింది. పోర్టులోనున్న కార్మిక సంఘాలన్నీ ఏకపక్షంగా పోర్టు హాస్పటల్ ను ప్రైవేటీకరించొద్దని స్పష్టంగా చెప్పాయి . ఏపీ హైకోర్టు కూడా హాస్పిటల్ విషయమై కార్మిక సంఘాల అభిప్రాయాలను తీసుకోవాలని చెప్పింది. కార్మికులు, కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా గోల్డెన్ జూబ్లీ హాస్పటల్ ప్రైవేటుకు ఇవ్వడానికి యాజమాన్యం మరియు ప్రభుత్వం ముందుకెళ్లడం చూస్తే ఎంత అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారో తెలుస్తోంది. అందువలన, ఉద్యోగ, కార్మిక, రిటైర్ అయిన కార్మికుల కుటుంబాలకు పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ ను నష్టదాయకమైన పిపిపి పద్ధతిలో ప్రైవేటు వారికివ్వరాదని, దానికి బదులుగా నిరంతరం లాభాలతో నడుస్తున్న విశాఖ పోర్టు సొంత నిధులతోనే పోర్టు ఆసుపత్రిని అత్యంత మల్టీ-సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, స్పెషలిస్ట్ డాక్టర్లను, ల్యాబ్ లను, స్పెషలైజ్డ్ స్టాఫ్ ను, నాణ్యమైన మందులను పోర్టు సొంత నిధుల తోనే అభివృద్ధి చేసే చర్యలను చేపట్టాలని సిఐటియు కోరుతోంది. ఈ విషయమై పోర్టు యాజమాన్యం, కేంద్ర ప్రభుత్వం పోర్టు జి.జె ఆసుపత్రిని పి పి పి ఇవ్వాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. విశాఖ పోర్టు ఆసుపత్రిని పిపిపి కి ఇవ్వాలనే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, పోర్టు సొంత నిధులతోనే "మల్టీ సూపర్ స్పెషాలిటీ" ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని కోరుతూ వేలాది సంతకాలు సేకరణ ఈరోజు నుంచి చేసి విశాఖపట్నం పోర్టు చైర్పర్సన్ గారికి, అలాగే ట్రాన్స్పోర్టు సెక్రటరీ, న్యూ ఢిల్లీకి అందజేస్తారు. సెప్టెంబర్ 19 నిరసన బ్యాడ్జీలతో నిరసన, పోర్టు ఏ.ఓ.బి వద్ద సెప్టెంబర్ 24న ఒక రోజు ధర్నా చేద్దాం. అనంతరం పోర్ట్ హాస్పటల్ వద్ద వేలాది మందితో అక్టోబర్ 1నుంచి నిరవధిక దీక్షలు చేద్దాం, సాధించుకుందాం. ఈ వివిధ రకాల ఆందోళనా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పోర్ట్ అండ్ డాక్ ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు, క్యాజువల్ వర్కర్లు, పూల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సిఐటియు కోరుతున్నది. సోమవారం ప్రెస్మీట్లో యునైటెడ్ పోర్ట్ %ఇ% డాక్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.సత్యనారయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి రామలింగేశ్వర రావు,వి డి ఎల్ బి %ఇ% డాక్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జక్కన్న సత్యనారాయణ బి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో పలు అన్న సమారాధన కార్యక్రమాలు

**పాల్గొన్న వెలగపూడి ప్రతాప్ రుద్ర**





**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 16**

11వ వార్డు లో శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవాలు సందర్భంగా సోమవారం పార్వతి నగర లో భారీ అన్న సంతర్పణ జరిగింది,ఈ అన్న సంతర్పణకు విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు తనయుడు వెలగపూడి ప్రతాప్ రుద్ర ముఖ్య అతిథిగా విచ్చేశారు, ఆయనతో 11 వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి ఏరువాక సన్యాసిరావు, మజ్జి లక్ష్మి, కనకల గురునాథ్,కొల్లి ఎర్రాజీ రావు, లొడగల రమణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారి దర్శించుకున్న.. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు





**సింహాచలం, పెన్ పవర్, సెప్టెంబర్ 16**

శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, సింహాచలం సోమవారం మాజీ మంత్రి, ప్రస్తుతం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్ మూర్తి, ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్యులు, నాదస్వర వేద మంత్రాలతో స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తంభము ఆలింగనం, బేడా మండపము ప్రదక్షిణ, అనంతరం స్వామివారి దర్శనము, తదుపరి వేద పండితులచే వేద ఆశీర్వచనము సహాయ కార్యనిర్వహణాధికారి ఎన్ ఆనంద్ కుమార్ చేయించి, స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందించారు. తదుపరి స్వామివారి పవిత్రోత్సవాల్లో పాల్గొన్నారు. వీరితో కార్పొరేటర్ పివి నరసింహం దేవాలయ మాజీ ధర్మకర్త గంట్ల శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

## వందే భారత్ రైలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో నగర మేయర్









**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 16**

నగరాల మధ్య దూరాన్ని తగ్గించేందుకు హై స్పీడ్ వందే భారత్ రైలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె విశాఖపట్నం నుండి దుర్గ్ మధ్య వందే భారత్ రైలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర పౌర విమానాయాల శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు భరత్, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, గణబాబు, విష్ణు కుమార్ రాజు, మాజీ శాసనసభ్యులు గొల్ల బాబురావు, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, పోలీస్ కమిషనర్ తదితరులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరాల మధ్య దూరాన్ని తగ్గించేందుకు ఈ హై స్పీడ్ రైలు ఎంతో ఉపయోగపడతాయని, విశాఖపట్నం - దుర్గ్ ఈనెల 20వ తేదీ నుండి గురువారం మినహా ప్రతిరోజు విశాఖపట్నం నుండి మధ్యాహ్నం గంటలు 2.50 నిమిషాలకు బయలుదేరి రాత్రి గంటలు10.50 నిమిషాలకు దుర్గ్ చేరుతుందని అలాగే ఉదయం గంటలు 5.45 నిమిషాలకు దుర్గ్ లో బయలుదేరి మధ్యాహ్నం గంటలు 1.45 నిమిషాలకు విశాఖ చేరుతుందని తెలిపారు. ఈ రైలును నేడు ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ లో నమో భారత్ ర్యాపిడ్ రైలు పేరుతో ప్రారంభిస్తున్నారని వర్చువల్ గా నేడు విశాఖలో ఈ రైలు ప్రారంభించడం జరిగిందన్నారు.

## ఆకస్మికంగా సందర్శన ఎం.వి.పి పోలీసు స్టేషన్

*నగర పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి*





**విశాఖ సిటి, పెన్ పవర్, అక్టోబర్ 16 :**

ఎం.వి.పి పోలీసు స్టేషన్ ను ఆకస్మికంగా సంద ర్శించిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్.సోమవారం సాయంత్రం ఎం. వి.పి పోలీసు స్టేషన్ ను సందర్శించిన సీ.పీ పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చిన ఫిర్యాదుదారుల తో అధికారులు మరియు సిబ్బంది ప్రవర్తిస్తున్న తీరును స్వయముగా ఫిర్యాదుదారుల తో మాట్లాడి తెలుసుకున్నారు , వారి సమస్యలను తెలుసుకొని, పోలీస్ స్టేషన్ నుండి వాటిని పరి ష్కరిస్తున్న తీరును పరిశీలించారు, అనంతరం స్టేషన్ బయటా,లోపలా నిశితంగా పరిశీలించిన సి.పి స్టేషన్ ఆనుకొని ఉన్న ఖాళీ ప్రాంతాలను వ్యర్థాలతో నింపకుండా, ఆయా ఖాళీ ప్రాంతాల ను శుభ్రము చేయించి,మొక్కలు నాటాలని ఆదేశించారు, స్టేషన్ ఆవరణ మొత్తం ఎల్ల ప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, స్టేషన్ తో పాటుగా మరుగు దొడ్లను ఎల్లవేళలా పరిశుభ్రం గా ఉంచుకోవాలి అనీ ఆదేశించారు, స్టేషన్ లోపల మొత్తం పరిశీలించిన సి.పి స్టేషన్ నందు సిబ్బంది పనితీరును పరిశీలించారు, స్టేషన్ నందు ఎల్లవేళలా తగు సిబ్బంది అందు బాటులో ఉండాలనీ ఆదేశించారు, పెండింగ్ కేసులు తక్షణం పరిష్కరించాలని తెలిపారు, అన్ని రిజిస్టర్లు ఎల్లవేళలా అప్డేట్ గా ఉండాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడుతూ వారికి సమస్యలు ఏమైనా ఉంటే తెలుపమని అడిగా రు , సిబ్బంది తెలిపిన కొన్ని సమస్యలను తక్షణ పరిష్కారం కొరకు చర్యలు తీసుకు న్నారు, అదేవిధముగా సిబ్బందికి కుటుంబ పరముగా, ఉద్యోగం పరముగా,ఇతర ఏ సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 79950957 99 నెంబరుకు తెలియపరచమని తెలిపారు, అనంతరం స్టేషనుకు ఫిర్యాదులకు వచ్చే ఫిర్యాదుదారులతో స్పందిస్తున్న తీరు తెలుసు కొని ,ఫిర్యాదుదారులకు మర్యాద ఇస్తూ వారి సమస్యలను కూర్చోబెట్టి వినాలని, వాటిని పారదర్శకముగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కారించాలని తెలిపారు, క్రైమ్ పోలీస్ స్టేషన్ అవరణలోగల సీజ్ చేయబడిన , వినియోగం లో లేని వాహనాలను పాడవకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు, స్టేషన్ లో పలు విభాగాలలో పనిచేస్తున్న అధికారులు మరియు సిబ్బందితో వారి విధి విధానాలు నిర్వహిస్తున్న తీరు పరిశీలించి పలు సూచనలు చేశారు. పర్యాటక ప్రదేశాలతో పాటుగా, తీరప్రాంతం ఎక్కువగా ఉన్న స్టేషన్ పరిధిలో దొంగతనాలు, అసాంఘిక చర్యలూ జరగకుండా క్రైమ్ పోలీసులు పోలీసింగ్ చేయాలనీ, సీసీటీవీ కెమెరాలు మరిన్ని వినియోగించు విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ యొక్క ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించాలనీ, గంజాయి రవాణా దారులను అరెస్టు చేయాలనీ, స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన అదేశాలు జారీ చేశారు, విధులలో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్ప డినా కఠిన చర్యలు తీసుకోబడతాయనీ కావునా ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భముగా తెలియజేశారు.

## వినాయకుని ఉత్సవాల్లో భాగంగా ఈ బోనింగి గ్రామంలో భారీ అన్న సమారాధన

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన నాయకులు రామ గోవిందరావు.**





**పరవాడ(పెన్ పవర్): సెప్టెంబర్ 16**

మండలం ఈ బోనంగి గ్రామంలో వినాయకుని అనుపు ఉత్సవాల్లో భాగంగా గ్రామ యువత ఏర్పాటుచేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని పెందుర్తి నియోజకవర్గం జనసేన ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు సోమవారం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఉత్సవాలు సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ క్రీడా పోటోల్లో గెలుపొందిన విజేతలకు సీఐ మల్లికార్జునరావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు చందక గోవిందరాజు, ఎండి రాజు, చందకృష్ణ, దామురోతి నరసింగరావు, దామురోతి తాతబాబు, అట్ట నూకరాజు, బొడ్డు శ్రీనివాసరావు, గొల్లవిల్లి గంగరాజు, రోనంకి మన్మధరావు,కట్టుమూరి లోకేశ్వరరావు, ఇరోతి రమేష్ కుమార్, యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులతో జురూస్ వేడుకల్లో పాల్గొన్న.. పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు






**గోపాలపట్నం, పెన్ పవర్, సెప్టెంబర్ 16**

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి జన్మదిన ఈద్ మీలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి జురూస్ వేడుకల్లో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రిక్కిరిసిన ముస్లిం సోదరులతో ఎమ్మెల్యే గణబాబు వివిధ మసీదులకు చెందిన ముస్లింలు భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లింలకు అతి పవిత్రమైన పండుగని ఈ పండుగ జరుపుకునే ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ర్యాలీలో పలువురు ముస్లింలు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి వారిని దర్శించుకున్న.. ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు







**సింహాచలం, పెన్ పవర్, సెప్టెంబర్ 16**

శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో సోమవారం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ముందుగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ శ్రీనివాస్ మూర్తి, ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు, ఆర్చక స్వాములు వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తంభం ఆలింగనము, బేడ మండపం ప్రదక్షిణ, స్వామివారి దర్శనము, తదుపరి వేద పండితులచే వేద ఆశీర్వచనము చేయించి, స్వామివారి శేష వస్త్రముతో సత్కరించి, ప్రసాదాలను అందజేశారు. అనంతరము పవిత్రోత్సవాల్లో పాల్గొన్నారు. రాజగోపురం పక్కన దీపాలంకరణ మండపము నిర్మాణమునకు కొబ్బరికాయ కొట్టడమైనది. కేశఖండనశాల యందు నూతనంగా నిర్మించిన భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు.